# దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకండి, వెంబడించండి

# నిత్యజీవాన్ని పొందండి !!!

ప్రతీ సంఘం లోనూ "నిత్యజీవాన్ని" గూర్చి లేక "దేవుని రాజ్యాన్ని" గూర్చి బోధిస్తున్నా దాన్ని అపొస్తలుల బోధ ద్వారా (యూదా 3; 2 కొరింథీ. 4:3; 12:18; 13:8; ఎఫెసీ. 4:1-15) పొందుకొనేటట్లు కాకుండా "అనుకూలమైన బోధల" ద్వారా పొందుకొనేటట్లు బోధిస్తున్నారు (2 తిమోతి 4:1-4). ఉదాహరణకు యోహాను 16:7-14; రోమా 8:9; అపో.కా. 18:24-25 ప్రకారం మీరు పరిశుద్ధాత్మతో ఒప్పింపబడితే అపొస్తలుల బోధ ప్రకారం ఎందుకు నడచుటలేదు (యోహాను 16:7-14)? అపొస్తలులవలె పస్కా, మొదలగు పండుగలను (1 కొరింథీ. 5:6-8; అపో.కా. 18:21 కె జె వి; గలతీ. 2:14) ఖచ్చితమైన తారీఖులందు ఎందుకు పాటించుటలేదు? అంటే మిమ్మును ప్రేరేపిస్తున్నది సాతాను కాదా (1 యోహాను 2:19, 29; 2 థెస్సలో. 2:9-12; 1 తిమోతి 4:1-2; యోహాను 8:44-47; 10:26-27)? అపొస్తలులు పాటించని జనవరి 1 - క్రొత్తసంవత్సరం, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, ఆదివారం - పునరుద్ధానదినము, డిసెంబర్ లో క్రిస్టమస్ ఎందుకు పాటించు చున్నారు? కలిపిన వీటినిమిత్తం మీరు పాపులు కారా (ప్రకటన 22:18-19; ద్వి.కా. 12:32; 4:1-2)? మిమ్మును గూర్చి స్పష్టంగా చెప్పాలంటే, రోమా 11:13-23 ప్రకారం అంటుకట్టబడకుండా, గలతీ. 2:14 ప్రకారం నడువకుండా, 1 కొరింథీ. 5:6-8 ప్రకారం పస్కాపండుగను, పులియని రొట్టెల పండుగను చేయకుండా, 1 కొరింథీ. 7:17-19 ప్రకారం 10 ఆజ్ఞలను (మార్కు 2:27-28) మొదలగు ఆజ్ఞలను (ప్రకటన 12:17) పాటించకుండా దేవుని పిల్లల ముసుగులో ఉన్న సర్పసంతానమైన (మత్తయి 13:25, 39-43; 2 కొరింథీ. 11:4, 13-15; 1 తిమోతి 4:1-2), సాతాను సంఘాలైన ఆర్.సి.ఎం, లూథరన్, బైబిల్ మిషన్, జి.డి.ఎం, సి.ఎస్.ఐ, సిలోన్ పెంతెకొస్తు, ది పెంతేకొస్తు చర్చ్, మన్నా పెంతెకొస్తు, ఇండియా పెంతెకొస్తు, క్రీస్తు సంఘం, యెహోవ సాక్షులు, దేవుని సంఘము, ప్రవచన దేవుని సంఘము, హొసన్నా మందిర్, బ్రెథ్రెన్ సంఘం, హెబ్రోన్ సంఘం, ఎల్.ఇ.ఇఫ్, కల్వరి టెంపుల్, బెరాకా అపోస్టోలిక్ చర్చ్, క్షత్రియ క్రిస్టియన్ చర్చ్, రెడ్డి క్రిస్టియన్ చర్చ్, చౌదరి క్రిస్టియన్ చర్చ్, కాపు క్రిస్టియన్ చర్చ్, హై క్యాస్ట్ చర్చ్, సుప్రీం హై క్యాస్ట్ చర్చ్, మా కులం చర్చ్, సాయంకాలం వెలుగు చర్చ్, వధువు సంఘం, రివర్సైడ్ చర్చ్, అప్పర్ రూమ్ చర్చ్, రాక్ చర్చ్, చర్చి ప్రక్కన చర్చ్, మొదలగు తల, తోక లేని, ఆయా రకాల దొరల డబ్బుకు అమ్ముడు పోయి బోధించే సంఘాల ద్వారా "నిత్యజీవాన్ని" లేక "దేవుని రాజ్యాన్ని" పొందుకొనేటట్లు బోధిస్తున్నారు (ప్రకటన 2:9; 3:9 ; 2 కొరింథీ. 4:3; 1 పేతురు 2:8; యెహెజ్కెల్ 3:20; యిర్మియా 6:16-21; మత్తయి 15:14; 23:13-14; లూకా 11:52; 2 కొరింథీ; 2:17; పిలిప్పీ. 3:17-20; 1 థెస్సలో. 2:1-5; 14; 2 తిమోతి 4:1-4). గనుకనే ప్రతీ సంఘంలో అంతమంది ఉంటున్నారు (మత్తయి 7:13-23).

"యావె" వారు ఆజ్ఞాపించిన పండుగలను (1 కొరింథీ. 5:6-8; 16:7-9; అపో.కా. 18:21; 26:23) తప్పుడు తారీఖు లందు చేయు సంఘాలెన్నో ఇశ్రాయేల్ దేశంలోనే కాదు, ప్రపంచమంతా ఉన్నాయి (అపో.కా. 15:24; 1 యోహాను 2:19). ఇవి కూడా సాతాను సంఘాలే (ప్రకటన 2:9; 3:9; యోహాను 8:37, 47). కేవలం ఒక సబ్బాత్ మాత్రమే పాటించే అనేక సంఘాలు, "యావె, యాషువ మెస్సియా" అను పరిశుద్ధ నామములు పలుకుచు, "దేవుడు, ప్రభువు, ఆమేన్" అను పదాలను నిషేధించుచూ (శాపగ్రస్తులు - గలతీ. 1:6-10; ప్రకటన 22:18-19), దేవుని పండుగలను, నెల ప్రారంభదినాలను తప్పుడు తారీఖులలో పాటిస్తూ, మలం తినే నాటు కోళ్ళను తింటూ, పారం కోళ్లను తింటూ, అన్యుల అచారాలన్నీ పాటిస్తూ ప్రపంచమంతా ఉన్న "యావె సమాజములు, జీవంగల ఎలోహిం సమాజాలు, మెస్సియా సమాజాలు", మొదలగు పేర్లతో ఉన్న సమాజాలన్నీ సాతాను సమాజాలని చెప్పక తప్పదు (ప్రకటన 2:9; 3:9) ఏలయనగా ఈ సమాజాలన్నీ "స్వనీతితో నడిచే సమాజాలే (రోమా 10:1-3)", వీరంతా తోటి సహోదరులకు బయలు పర్చబడిన దేనిని అంగీకరించరు (1 కొరింథీ. 2:10-15; 14:26-33; పిలిప్పీ. 3:12-16; గలతీ. 5:25), వీరు కూడా తోటి సహోదరులను ద్వేషించే వారే (1 యోహాను 2:9-11; 3:10-16, 23; 4:20-21; 5:1-4; యోహాను 13:34-35; 17:20-21; 1 కొరింథీ. 11:16-19), చదవండి యోహాను 5:38, 44-47; 7:19, 49; 8:31-32, 37, 44-47; 10:26-28; యిర్మియా 11:1-5; మత్తయి 3:7; 5:21; 7:13-23; 23:1-3; 33; 12:34). "కఠినమైన ఆజ్ఞయైన ఆభరణాలను తీసివేయమని ఏ సంఘమూ బోధించుటలేదు". "యావె" వారి పోలిక మగరూపము (ఆ.కా. 1:17; 1 కొరింథీ. 11:1-7), దానికి గుర్తుగా మగపిల్లలందరికి గెడ్డం, మీసములు వచ్చుచున్నవి. అందుకే గెడ్డం, మీసములు

గొరిగించుకోరాదని ఆజ్ఞాపించబడినది (లే.కా. 19:27). ఆజ్ఞ మీరితే అనగా "మగరూపాన్ని ఆడరూపానికి మార్చితే అనగా ఆడంగితనము అనే వేషం వేసుకొంటే" నరక శిక్ష తప్పదు అని వ్రాయబడినది (1 యోహాను 3:4; 1 కొరింథీ. 6:1-11). ఆదియందు మగ, ఆడ రూపానికి ముక్కుకు, చెవులకు "యావె" వారు చిల్లులు పెట్టలేదు. అందుకే మగ, ఆడ పిల్లలు ముక్కుకు, చెవులకు చిల్లులతో జన్మించుటలేదు. అందుకే ముక్కు, చెవులకు చెల్లులు పెట్టరాదని ఆజ్ఞాపించబడినది (ని.కా. 11:1-2; 33:1-6; ద్వి.కా. 14:1; 1 కొరింథీ. 12:23-25; 1 తిమోతి. 2:9; 1 పేతురు 3:1-6). స్త్రీలు ఆభరణాలు - తీసివేయరని, పురుషులు - గెడ్డం, మీసములు గొరిగించుట మానరని నేటి బోధకులకు బాగా తెల్సు. అందుకే కఠినమైన ఆజ్ఞలను బోధించుటలేదు. అలాగే కఠినమైన ఆజ్ఞయైన "అన్యుల ఆచారాలను పాటించరాదని" బోధించుటలేదు (లే.కా. 18:1-5; కొలస్స. 2:8, 20-22). నేటి విశ్వాసులు "అన్యుల ఆచారాలను పాటించుట మానరని నేటి బోధకులకు బాగా తెల్సు". అందుకే కఠినమైన ఆజ్ఞలను బోధించుటలేదు. విశ్రాంతి దినమును పాటిస్తూ, ఆదివారం నాడు వాక్యం బోధిస్తే పాపం కాదు. సాతాను సంఘాలు "శనివారం - పునరుద్ధాన దినమని" అంగీకరించవు, నేటికీ "ఆదివారం - పునరుద్ధాన దినమని" సాతాను సంఘాలు నమ్మి నశించిపోవుచున్నాయి (2 కొరింథీ. 4:3; లూకా 19:42-43). మరికొన్ని ఉదాహరణలను చూడండి (1 యోహాను 1:6; 2:4-19, 26-29; 3:4-24; 4:21; 5:1-4).

**(1).** ప్రతీ సంఘంలోనూ ఏ ఒక్కరు "యేసు" వారు చెప్పినట్లు "దేవుని రాజ్యాన్ని" అనగా దేవుని ఆజ్ఞలను గైకొను ప్రజలను (లూకా 17:21; అపో.కా. 26:23; 2 థెస్సలో. 2:15; 1 కొరింథీ. 14:37; హెబ్రీ. 12:22-23; 11:16) అనగా అపొస్తలులు కట్టినటువంటి పరిశుద్ధ సంఘమును వెదకుటలేదు (1 కొరింథీ. 1:1-3; రోమా 1:1-7), అలాగే "నీతిని" అనగా 10 ఆజ్ఞలను (మార్కు 10:17-27; 2:27-28), మొదలగు ఆజ్ఞలను (1 కొరింథీ. 14:37; ద్వి.కా. 6:25), పండుగలను పాటించు ప్రజలను (1 కొరింథీ. 5:6-8) అనగా అపొస్తలులు కట్టినటువంటి పరిశుద్ధ సంఘమును వెదకుటలేదు - మత్తయి 6:33. నిజంగా మీరు దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకు చున్నారా? **(2).** "ప్రతీ బోధకుడు చెప్పే బోధ - సత్యమో లేక అసత్యమో" అని నిర్ధారించుటకు "లేఖనాలను" ప్రతీ సంఘంలోనూ ఏ ఒక్కరు పరిశోధించుటలేదు, ఒకవేళ పరిశోదించినా "బయలు పర్చబడిన దానిని" ఎవ్వరూ పాటించుటలేదు (2 తిమోతి 3:1-9). ఉదాహరణకు (1). "మలం తినే పందేనా హేయమైనది"? మలం తినే కోళ్లు, మలం తినే పారం కోళ్లు హేయమైనవి కాదా? ఆలోచించండి మీరు ఆత్మీయంగా మోసపోలేదా? (2). ద్రాక్షా పండ్లు తినవచ్చా? ద్రాక్ష సారా త్రాగుట తప్పు ఎట్లగును (మత్తయి 11:19; లూకా 7:33-34 ; 1 తిమోతి 5:23)? ఆలోచించండి మీరు ఆత్మీయంగా మోసపోలేదా? (3). "ఆదాము, హవ్వ" లకు లేని చిల్లులు మీ పిల్లలకు ఎందుకు పెట్టు చున్నారు? నిత్య దాసులకు ఒక చెవికి మాత్రమే "చిల్లు" పెట్టాలని తెలియదా (ద్వి.కా. 15:12-18)? చెవులకు చిల్లు కలిగిఉండుటకు మీరు నిత్యదాసులా (ద్వి.కా. 15:12-18)? ముక్కుకు చిల్లు కలిగిఉండుటకు మీరు సూర్యుని ఆరాధించేవారా (యెహెజ్కెల్ 8:16-18)? నేడైనా ఆలోచించండి మీరు ఆత్మీయంగా మోసపోలేదా? (2 తిమోతి 3:15; 2 పేతురు 3:15-17; అపో.కా. 17:10-12). **(3).** "సమస్త బోధలను" పరిశీలించి "మేలైన బోధను అనగా అపొస్తలుల బోధను" మీరెందుకు పాటించుటలేదు? మీకు "అపొస్తలుల బోధ ఇష్టం లేదు కదా? (1 తిమోతి 6:3; 1 థెస్సలో. 5:21). ఎఫెసీ. 5:10-17 ప్రకారం "ప్రభువు" నకు ఏది ప్రీతికరమో దానిని పరీక్షించుచున్నారా? జ్ఞానుల వలే నడుచుకొను చున్నారా? "ప్రభువు" యొక్క చిత్తమేమిటో గ్రహించారా? పిలిప్పీ. 4:8-9 ప్రకారం ఏవి సత్యమైనవో, ఏవి పవిత్రమైనవో విని, చూసి అవి అపొస్తలుల బోధకు (4:9; 2 తిమోతి 2:15; 3:14-15; 1 కొరింథీ. 2:13) సరి పడుచున్నవో, లేదో పరిశీలిస్తున్నారా? “జనవరి 1 అనే రోమీయుల దేవత పండుగ” చేయుట దేవునికి ఇష్టమా? తప్పుడు తారీఖులందు ప్రతీ నెలప్రారంభ దినమును, పస్కా మొదలగు పండుగలను చేయుట "యావె" వారికి ఇష్టమా? ఆలోచించండి మీరు మోసపోలేదని ఎలా సమర్ధించుకొంటారు? **(4).** లోపంగా ఉన్నవాటిని దిద్దితే, సంపూర్ణమైన బోధ బోధిస్తే (అపో.కా. 26:24-31; 2 తిమోతి 1:15; 4:16) సొంత సంఘాన్ని విడచి పోతారనే భయంతోనే కదా మీరు లోపాలను దిద్దుటలేదు. ఔనా? అందుకే "మీవల్ల - మీ బోధకులకు లాభం, వారి వల్ల - మీకు లాభం". ఔనా (1 కొరింథీ. 15:12-19)? " ఏ చర్చి కు వెళ్లితే లాభమో విశ్వాసులైన మీకు తెల్సుబాగా తెల్సు". అందుకే 2 తిమోతి 4:1-4 ప్రకారం మీరు మీకు నచ్చిన బోధకులను ఎన్నుకొన్నారు. అంతేతప్ప నిత్యజీవము కావాలని కాదు. నిజాన్ని ఈనాడైనా ఒప్పుకోండి. నిత్య జీవాన్ని గూర్చి బోధించే సంఘాలు మీ ఇంటికి దగ్గరలో ఉండవు సత్యం లోతులో ఉందని, దూరంగా ఉందని తెలియదా? (ప్రసంగి 7:24). మీరు దేవునిచే

ఏర్పర్చబడినవారైతే దూర ప్రాంతాల్లోకి వెళ్లి వెదకండి (1 థెస్సలో. 5:21; తీతు 1:5-9; 2 కొరింథీ. 2:17; పిలిప్పీ. 3:12-20; 4:8-9; తీతు 2:1-8, 3:1-5; కొలొస్స. 2:12-24). దగ్గరలో అపొస్తలుల బోధను బోధించే సంఘాలు లేవని నచ్చిన బోధతో సరిపెట్టుకొంటే చాలదు. దూర ప్రాంతాలలో ఎక్కడైనా లేక ఎవరైనా అపొస్తలుల బోధను బోధించే వారున్నారేమో వెదకండి (1 థెస్సలో. 5:21; యిర్మియా 6:16-21). పురాతన మార్గమే మోషే వారి బోధ, అపొస్తలుల బోధ (ప్రకటన 11:1-7; జెకర్యా 4:1-14). ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. కనీసం ఈ నాలుగు లక్షణాలు మీలో ఉంటే మీరు దేవుని రాజ్యమునకు ఏర్పర్చబడిన వారని నిర్ధారించుకోవచ్చును (2 తిమోతి 3:15; 4:1-4; 5:15; 1 థెస్సలో. 3:1-10; పిలిప్పీ. 3:12-20 మొ.వి), లేకుంటే మీరు "గురుగు" లని నిర్ధారించవచ్చును (మత్తయి 13:24-25, 39; యోహాను 8:37-47; 10:26-28). అన్యుల ఆచారాలను పాటించే ఇశ్రాయేలీయులేమి, నేటి క్రైస్తవులేమి సర్ప సంతానము కాదా (లే.కా. 18:1-5; 2 రాజులు 17:1-23, 33-41; ని.కా. 34:15-16; ద్వి.కా. 7:1-26; గలతీ. 4:8-11; కొలస్స. 2:8, 20-22; ఎఫెసీ. 4:17-24; 1 పేతురు 4:1-4 మొ.వి)? ఎంతో నీతి లోను, పరిశుద్ధతలోను పండిపోయిన యూదులే దేవుని రాజ్యాన్ని పొందుకోలేకపోయారు (మత్తయి 5:20, 23:33-39; యోహాను 44; 12:42-43; రోమా 9:30-33; 10:1-3; లూకా 19:41-44). కుల, మతాచారాలను నేటికీ పాటించే మీరు, వర్మ, శర్మ, రాజు, రెడ్డి, నాయుడు, చౌదరి, నాయక్, సింగ్, ఖాన్, మహమ్మద్, జైన్ మొదలగు కుల, మత తోకలను కత్తిరించని మీరు, క్రిస్టియన్ సర్టిఫికెట్ లేని మీరు, మలం తినే కోళ్లను తినే మీరు, గెడ్డం, మీసాలను గొరిగించే మీరు (ఆడంగితనం గల మీరు), కనీసం శాస్త్రులకు, పరిసయ్యులకు ఉన్నటువంటి నీతిలేని మీరు (మత్తయి 5:20), పరిశుద్ధతలేని మీరు, హేయమైనవి తినే మీరు, - ఇశ్రాయేలీయుల కంటే గొప్పవారా? కాస్త ఆలోచించండి (యిర్మియా 13:11, 20, 33:9; యెషయా 51:2; ద్వి.కా. 4:6, 26:18-19; జెకర్యా 12:1-7; జెఫన్యా 3:20). అందుకే ముందుగా ప్రాథమిక బోధలు నేర్చుకోండి. 4 ప్రపంచ సామ్రాజ్యాల చరిత్రను, సంఘకాలాలను, అపొస్తలుల బోధను తెలుసుకొండి (మత్తయి 7:13-14; లూకా 13:23-24; 1 కొరింథీ. 11:34; తీతు 1:5).

## 4 ప్రపంచ సామ్రాజ్యాలు (JEWISH HISTORY లో చూడండి)

(1). బబులోను = సింహం (Iraq) = 626 బి.సి/బి.సి.ఇ నుండి 538 బి.సి వరకు.

(2). మాదీయ, పారసీక (Iran) = ఎలుగుబంటి = 538 బి.సి నుండి 331 బి.సి వరకు.

(3). గ్రీకు (Greece) = చిరుతపులి = 331 బి.సి నుండి 146 బి.సి వరకు.

(4). రోమా (Italy) = భయంకరమైన మృగము = 146 బి.సి నుండి ఎ.డి/సి.ఇ 1798 వరకు. రెండవ సారి ప్రపంచాన్ని సుమారు సి.ఇ 2132 నుండి సి.ఇ 2136 వరకు పాలిస్తుంది (ప్రకటన 13:1-18; 12:1-12; 11:7-13; దానియేలు 2:1-45; మత్తయి 24:15-35; 1 కొరింథీ. 2:10-15; 14:26-40).

## 7 సంఘ కాలములు (ప్రకటన 2, 3 అ.)

(1). ఎఫెసు సంఘం = అర్థం = కోరుకొన్నది = ఎ.డి 33 నుండి 40 వరకు.

(2). స్ముర్ణ సంఘం = అర్థం = బోళము = ఎ.డి 40 నుండి 51 వరకు.

(3). పెర్గము సంఘం = అర్థం = ఉత్తమమైనది = ఎ.డి 51 నుండి 538 వరకు.

(4). తుయతైర సంఘం = అర్థం = నిరంతర త్యాగము = ఎ.డి 538 నుండి 1965 వరకు.

(5). సార్దీస్ సంఘం = అర్థం = బయటకు వస్తుంది = ఎ.డి 1965 నుండి 2088 వరకు.

(6). ఫిలదెల్ఫియ సంఘం = అర్థం = సహోదర ప్రేమ = ఎ.డి 2088 నుండి 2129 వరకు.

(7). లవొదికయ సంఘం = అర్థం = ప్రజాభిప్రాయం = ఎ.డి 2129 నుండి 2136 వరకు.

**"యాషువ మెస్సియా" వారి రాజ్య పాలన = ఎ.డి/సి.ఇ 2136 నుండి ఎ.డి/సి.ఇ 3136 వరకు.**

**తీర్పు దినము =** ఎ.డి/సి.ఇ 3136 (యిర్మియా 25:29; ప్రకటన 20:11-15). ఈ సంవత్సరాలను సుమారుగా చరిత్రను, లేఖనాలను బట్టి చెప్పుచున్నాము. "ఇశ్రాయేలీయులను శిక్షించి నట్లే" అనీతిమంతులందరిని కొన్ని సంవత్సరములు దాస్యం తోను, కొన్ని సంవత్సరములు చెర పట్టబడుటతోను, కొంతకాలం క్షామముతోను, మావి తినుటతోను, పిల్లలను వండుకొని తినుటతోను, రేప్ చేయబడుటతోను, హోలోకాస్ట్ లాంటి దాని తోనూ, హమాస్ దాడిలాంటితోను, ఆయా రకాలైన అవమానాలతోను, ఆయా తెగుళ్లతోను శిక్షించిన తర్వాత నిత్యనరకంలో శిక్షించుతారు (యిర్మియా 24:10-12; 25:29; 9:23-26; ద్వి.కా. 28:56-68; 2 రాజులు 6:24-33; వి.వా. 1:20; 2:2, 4:10; 5:11; 12; యెహెజ్కేల్ 14:1-5, 12-23; మత్తయి 10:14-15; 18:7; 13:39-43; లూకా 6:24-26; 10:10-20; 17:2632; యాకోబు 5:1-6; 2 థెస్సలో. 1:4-12; ప్రకటన 21:8). ప్రస్తుతం "యావె" వారు ఇశ్రాయేలీయులను శిక్షించుచున్నారు (1 కొరింథీ.10:11-22; 2 పేతురు 2:6; యూదా 5-7). తీర్పు దినమందు (సు. సి.ఇ 3136) అనీతిమంతులందరిని శిక్షించుతారు (యిర్మియా 25:29; 2 కొరింథీ. 5:10). తీర్పు దినమందు నీనెవె ప్రజలు, షేబ దేశం రాణి నేరం మోపుతారు జాగ్రత్త (మత్తయి 12:40-42). ప్రస్తుత దినములన్నీ నోవహు దినములుగా లేవా? సొదొమ దినములుగా లేవా?

క్రైస్తవులంటే ఎవరో, ఇశ్రాయేలీయులంటే ఎవరో ఈనాటికీ అనేకులకు అర్థం కాలేదు. చదవండి అపో.కా. 11:19-26; 26:28-29; 1 పేతురు 4:16-19. "మెస్సియా" ను వెంబడించేవారిని" అన్యజనులు "మెస్సియా"వారన్నారు. కావున "మెస్సియా" వారంటే "ఇశ్రాయేలీయులని" గ్రహించండి (గలతీ. 6:15-16; 2:14; ఎఫెసీ. 3:1-6; 2:14). ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులకు అంటుకట్టబడిన అన్యులంతా "ఇశ్రాయేలీయులని" నేటికీ క్రైస్తవులలో అనేకులకు తెలియదు. అందుకే ఇశ్రాయేలీయులంటే ఎవరో నేడైనా తెల్సుకోండి. (1). దేవునితోను, మనుష్యులతోను "పోరాడి, గెలిచినవారే" – ఇశ్రాయేలీయులు అనగా అన్యుల ఆచారాలు పాటించకుండా, పితరులైన అబ్రహాం వారు, ఇస్సాక్ వారు, యాకోబు వారు, దావీదు వారు నడచినట్లు "యావె" వారితో సంబంధం కలిగి "యావె" వారి ఆజ్ఞలను అనుచరించి నడచినవారు. చదవండి ఆదికాండము 32:28; హోషేయా 12:3-4. (2). గర్భములో ఉండగానే నిర్మింపబడినవారు, ఏర్పర్చబడినవారు, ఆత్మను పొందినవారు, విమోచింపబడినవారు – ఇశ్రాయేలీయులు, చదవండి యెషయా 43:1,14,20,25; 44:1-6; 21-24; 45:4; 46:1-4; ఎఫెసీ. 1:3-14.

(3). క్రొత్త సృష్టి పొందిన సున్నతి గలవారు (అనగా క్రొత్త సృష్టి పొందిన శరీర సంబంధులైన ఇశ్రాయేలీయులు), క్రొత్త సృష్టి పొందిన అన్యులు (కుల, మత ఆచారాలు పాటించక, గలతీ. 2:14 ప్రకారం నడచినవారు) - "ఇశ్రాయేలీయులు", చదవండి రోమా 11:13-23; 13:8-14; గలతీ. 6:15-16; 2 కొరింథీ. 5:17; కొలొస్స. 3:1-17. ఇలాంటి ఇశ్రాయేలీయులు మాత్రమే (అపో.కా. 10:34-36) దేవుని రాజ్యమును, నీతిని, వెదకి, వెంబడించి "నిత్యజీవాన్ని పొందుతారు". అందుకే అనేకులలో ఎనమండుగురు గాను (ఆ.కా. 7:1; 1 పేతురు 3:19-21), అనేకులలో ఇద్దరిగాను (స.కా. 14:23-24, 30-38; రోమా 9:27-33; మత్తయి 18:20), అనేకులలో 7000 మందిగాను (1 రాజులు 19:18; రోమా 11:1-6), అనేక మందలలో చిన్న మందగాను (లూకా 12:32; మత్తయి 7:13-23; 22:14; యెహెజ్కేల్ 15:12-22; 18:23-32) రక్షింపబడినారు. చివరిగా ఇశ్రాయేలీయులలోనుండి సుమారు AD/CE 2132 నుండి AD/CE 2136 మధ్య 1,44,000 మందిగాను (ప్రకటన 7:1-17), ఆయాభాషలు మాట్లాడు అన్యులలోనుండి - లెక్కించలేనంత మంది గాను (ప్రకటన 7:9-17) రక్షింపబడెదరు. ఇప్పుడూ అంతే. అందుకే అపొస్తలుల బోధ కాస్త తెల్సుకొనండి (మత్తయి 5:20; 12:41-42; లూకా 16:29-31).

**అపొస్తలుల బోధలు (యూదా 3):** (1). "యావె గ్రంథం లేక యెహోవ గ్రంథం లేక లేఖనాలు" అనాలే తప్ప "బైబిల్" అని గాని "వేదాలు" అని గాని పలుకరాదు (యెషయా 34:16; లూకా 21:22; 1 కొరింది. 15:4). "బైబిల్" అనేది తప్పుడు తర్జుమా. "యెహోవ గ్రంధాన్ని" వేదములు అని పలుకుట, వేదవాక్కులని పలుకుట, "యావె గ్రంథం" లో గీతలు గీయుట - సాతాను యొక్క ప్రేరేపణ అని గ్రహించాలి (2 కొరింథీ. 2:11). (2). "యెహోవ" వారు "యేసు" వారిగా జన్మించారు (1 తిమోతి 3:16; యోహాను 1:1-14; 3:28; తీతు 2:13; ని.కా. 20:1-3; యెషయా 43:10-12; 45:12-19; ప్రకటన 1:18; 4:8; 7:10-17; 21:3-27; 22:1). గమనిక:

దేవుని కుమారుడు, దావీదు కుమారుడు, మనుష్యకుమారుడు, అద్వితీయకుమారుడు, దేవుని గొర్రెపిల్ల, యూదా గోత్రపు సింహము, యెహోవ దూత, దేవుని దూత మొదలగు దేవుని వాక్యములు అలంకారం, మర్మము, ఛాయ, వర్ణన, ఉపమానము, దృష్టాంతము గా ఉన్నవి (ఎఫెసీ. 4:20-22; 1 కొరింథీ. 14:20). వీటిని మా వెబ్ సైట్ లో (WWW.YHWHCALENDAR49.COM) లో, Allegoric, Mysteries, Parables, Proverbs, Shadow, Symbolic లో చూడండి. (3). మారుమనస్సు పొందాక "యాషువ మెస్సియా" నామంలో (యేసు క్రీస్తు అనునది తప్పుడు తర్జుమా) బాప్తిస్మము పొందాలి (అపో.కా. 2:36-47; 8:16; 10:48). గమనిక: మారుమనస్సు లేనివారికి బాప్తిస్మము ఇచ్చేవారు సాతాను సేవకులు కాదా (1 కొరింథీ. 11:17-19; 2 కొరింథీ. 11:13-19)? అలాగే "యావె, యాషువ మెస్సియా" అను రెండు నామములలో, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మము ఇచ్చుట సాతాను సేవకులు చేసేపనని గ్రహించండి (2 కొరింథీ. 11:4, 13-15; గలతీ. 2:1-5). "యాషువ మెస్సియా" అను ఒకే ఒక నామంలో బాప్తిస్మము ఇవ్వాలి. (4). పరిశుద్ధాత్మ వరముతో లేఖనాలను పరిశోధించి బయలుపర్చబడినవాటిని అనుసరించాలి ఆలా అనుచరించనివారు - సర్ప సంతానమని గ్రహించండి (అపో.కా. 17:10-12; యోహాను 16:13-14; మత్తయి 6:30-34; 1 థెస్సలో. 5:21; 1 కొరింది. 11:16; 14:26-40; 2:7-14; ఫిలిప్పీ. 3:12-17; ఎఫెసీ. 5:1-21; కొలొస్స. 3:12-17; 2 కొరింది. 5:17; 1 కొరింది. 2:10-14; 11:16; 14:26-40; ప్రసంగి 7:26; సామెతలు 22:14; 7:1-27).

(5). పస్కా పండుగలో అనగా ఆబీబు 14 రాత్రిలో ప్రభురాత్రి భోజనం తినాలి (1 కొరింథీయులకు 5:6-8; అపో.కా. 18:21; స.కా. 9:13; లూకా 22:19). గమనిక: ఈ పండుగ ప్రతీ ఆదివారం రాదు, ప్రతీ నెలకు రాదు, ప్రతీ మూడు నెలలకు రాదు. పెంతెకోస్తు పండుగను (1 కొరింథీ. 16:7-9), పర్ణశాలల పండుగను (అపో.కా. 18:21 కె.జె.వి) మొదలగు పండుగలను యూదులతో పాటు పాటించాలి, ఖచ్చితమైన తారీఖులందు పాటించాలి (గలతీ. 2:14, 5:3; అపో.కా. 26:23; రోమా 2:24-29; 3:31; 11:13-13; 1 తిమోతి 1:3-11 మొ.వి). పరిశుద్ధాత్మ వరము పొందకుండా (1 కొరింథీ. 12:1-31) పండుగలకు తప్పుడు తారీఖులు నిర్ణయించువారు, తప్పుడు తారీఖులందు పాటించువారు సర్పాలని, సర్ప సంతానమని గ్రహించండి (ని.కా. 35:20-35; 36:1-3; స.కా. 11:25-29; మత్తయి 12:34; 23:33-39; ఎఫెసీ. 5:25-27; 2 కొరింథీ. 12:18; 13:8; 1 కొరింథీ. 7:17; యోహాను 3:27). విశ్రాంతి దినములను (మార్కు 2:27-28; అపో.కా. 13:42; లూకా 10:25-37), పండుగలను (1 కొరింథీ. 5:6-8) కొట్టివేశారని నమ్మేవారంతా, హేయమైనవి (పంది, నాటు కోళ్లు, పారం కోళ్లు, రొయ్యలు, పీతలు, సొర్రలు) తినవచ్చని నమ్మేవారంతా సర్పసంతానమే (మత్తయి 12:34; 23:33; యెషయా 66:17 = నిత్య ప్రవచనం; అపో.కా. 26:23; రోమా 3:31; 1 తిమోతి 1:3-11; కొలొస్స. 1:16-17). అనుకూలమైన బోధలే నేటి బోధకులు బోధించుచున్నారు అవేవనగా విశ్రాంతి దినము కొట్టివేయబడినది, పండుగలు కొట్టివేయబడినవి, మలం తినే కోళ్లను అనగా నాటు కోళ్లను తినవచ్చును, రొయ్యలను తిన వచ్చును మొ.వి.

(6). అపొస్తలుల భోధల్లోనూ, సహవాసంలోను ఉండాలి, నడవాలి అనగా యూదులేమి, అన్యులేమి పూర్ణ హృదయంతో ఆజ్ఞలను పాటిస్తూ, పండుగలను పాటిస్తూ, విశ్రాంతి దినములను పాటిస్తూ జీవించాలి (గలతీ. 2:14; 5:3; అపో.కా. 2:42-47; 2 కొరింది. 12:18; 13:8; యెషయా 56:1-7; అపో.కా. 26:23; 24:13-15; రోమా 3:31; 1 తిమోతి 1:3-11). (7). ఏర్పర్చబడినవారైనందున, ఏర్పర్చబడిన ఇశ్రాయేలు వారికి అంటుకట్టబడిన వారైనందున, వారివలె నడవాలి (గలతీ. 2:14; ఎఫెసీ. 1:1-14; జెకర్యా 8:23; ఆమోసు 9:11-13; అపో.కా. 15:12-29; గలతీ. 6:13-16; రోమా. 11:13-23; 2:26-29; 1 తిమోతి 1:3-11). (8). ఏర్పర్చబడినవారైనందున, ఏర్పర్చబడిన ఇశ్రాయేలు వారికి అంటుకట్టబడిన వారైనందున దేవుని రూపానికి చిల్లులు పెట్టరాదు, ఆది తండ్రి "ఆదాము" రూపానికి అనగా "యావె" వారి రూపానికి చిల్లులు పెట్టరాదు, ఆది తల్లి "హవ్వ" రూపానికి చిల్లులు పెట్టరాదు, ఆభరణాలు ధరించరాదు (గలతీ. 2:14; ఆదికాండము 1:27ఎఫెసీ. 1:1-14; 1 పేతురు 3:1-6; 1 తిమోతి 2:8-10). ఆభరణాలు ధరించు వారు = కలిపి చెరిపిన బోధను పాటించువారు = పిలువబడిన వారు (మత్తయి 22:14). అన్నీ తింటూ కేవలం "యావె" వారు తినిన, తినబోవు ఆవు మాంసమును నిషేధించరాదు (మత్తయి 13:39; 23:13-14, 33; హెబ్రీయులకు 12:15; ద్వి.కా. 4:1-2; 12:32; ప్రకటన 22:18-19; 2 తిమోతి 4:1-4; గలతి. 1:6-10; 1 కొరింథీ. 4:6). మలం తినే వాటిని (అనగా నాటు కోళ్లు, ఫారం కోళ్లు) తింటూ కేవలం "యావె" వారు తినిన (ఆ.కా. 18:7-8), మళ్ళీ తినబోవు “ఆవు మాంసమును తిననివారు శాపగ్రస్తులే” నని గ్రహించండి (గలతీ. 2:14; 1:1-10). (9).

ఏర్పర్చబడిన వారైనందున, ఏర్పర్చబడిన ఇశ్రాయేలు వారికి అంటుకట్టబడిన వారైనందున అన్యుల ఆచారాలను పాటించరాదు అనగా జన్మ దినమును, మరణ దినమును, సంవత్సరీకమును, తాళిను, బొందులను, గాజులను, చుట్లును, పట్టీలను లేక పట్టాలను, ఎదురు వచ్చుటను, ముహూర్తాలను, పాము శకునాలను, రాఖీ కట్టుటకు, పెండ్లిరోజును, సమర్తి దినమును, శ్రీమంతంను, అన్న ప్రాసనను, పుట్టువెంట్రుకలను తీయుటను, దిష్టి బిళ్ళ లేక సిగ్గు బిళ్ళను, బుగ్గ చుక్కను, దిష్టి బొట్టును, జనవరి 1ని, లెంట్ను, గుడ్ ఫ్రైడేను (గమనిక: సిలువ వేయబడిన దినము శుక్రవారం కాదు బుధవారం), ఈస్టర్ను (గమనిక: పునరుద్ధానదినము ఆదివారం కాదు శనివారం), క్రిస్మస్ను (గమనిక: డిసెంబర్ నెలలో కాదు ఇప్పుడైతే సెప్టెంబర్ లేక అక్టోబర్ నెలలో అనగా ఇజ్రాయెల్ లో ఎండాకాలంలో వస్తుంది ), ఆడపడుచు కట్నాలను, కట్నాలను, సారి మొదలగు ఆచారాలను పాటించరాదు (గలతీ. 2:14; లేవీయకాండం 18:1-5; కొలొస్స. 2:8, 20-22; 3:12; గలతీ. 4:8-11; 1 పేతురు 4:1-4; ఎఫెసీ. 4:17-24; 5:9-21). (10). గవర్నమెంట్ ఎదుట క్రైస్తవులము అని ఒప్పుకొనాలి అంటే క్రిస్టియన్ సర్టిఫికెట్ ను "ఎం.ఆర్.ఒ" గారి నుండి పొందాలి (మత్తయి 10:32-33; 1 పేతురు 4:17; 2 తిమోతి 2:12). (11). ఆయా కుల, మతాల, దేవుళ్ళ, దేవతల పేర్లను గెజిట్ లో మార్చు కొనాలి (2 కొరింది. 5:17; కొలొస్స. 3:1-12; తీతు 3:5; 1 థెస్సలో. 1:9-10; 2:5; 2:14; 1 కొరింది. 10:14; 1 యోహాను 5:21; అపో.కా. 15:20; గలతీ. 1:6-13; 2 కొరింది. 4:3; ద్వితీయోపదేశకాండం 12:1-3; 7:24-26; ని.కా. 23:13). (12). ఆడంగితనము అనగా గెడ్డం, మీసాలను తీసివేయరాదు, కత్తిరించుకొనాలి (1 కొరింధీ. 6:5-11; లే.కా. 19:27).

(13). సహోదరులను ద్వేశింపరాదు, అసహ్యించుకోరాదు అనగా చెప్పేది నిజమో కాదో గ్రహించకుండా మా అయ్యగారు చెప్పేదే నిజమని మోసగించుకోరాదు. మర్మాలన్నీ మా అయ్యగారికే, మా అన్నయ్యకే బయలుపర్చబడతాయని మోసగించుకోరాదు (మత్తయి 23:15), ఏలయనగా దేవుని ఆజ్ఞలను ద్వేశించినట్లగుతుంది (లే.కా. 26:14-15; 1 యోహాను 2:4-11; 3:4-24; 4:7-21; 5:1-2; 12 కొరింది. 14:26-40; అపో.కా. 13:45-52). (14). సొంతబోధలతో మోసగించుకోరాదు అనగా హిందువులు ఆభరణాలు ధరించవచ్చని, అన్యులు పీతలు, మలము తినేకోళ్ళు తినవచ్చని, అన్యులు అన్ని తినవచ్చని, అన్యులు సారా త్రాగరాదని, ఇశ్రాయేలీయులు వైన్, సారా త్రాగవచ్చని, హిందువులు పువ్వులు పెట్టుకోవచ్చని, ఖరీదైన వస్త్రాలు ధరించవచ్చని, హిందువులు తాళి ధరించవచ్చని, చుట్లు, బొట్లు, గాజులు మొదలగు ఆచారాలు పాటిస్తే పాపం కాదని, హిందువులు వేట మాంసం, చేపలు తింటూ కేవలం ఆవుమాంసమును నిషేధించుట పాపం కాదని, “ఆ యాజ్ఞలు ఇశ్రాయేలువారికేనని మోసగించుకోరాదు” (1 సమూ. 16:7; 2 కొరింది. 4:3; 1 కొరింది. 3:16; 2 తిమోతి 3:13; గలతీ. 2:6; 6:3-16). ఇవి కొన్ని మాత్రమే. అపొస్తలుల బోధను బోధించని నేటి సంఘాలన్నీ సాతాను సంఘాలే (ప్రకటన 2:9; 3:9; 2 తిమోతి21:24-26).

చాలా సంఘాలలో విశ్వాసులనే మొక్కలను నాటి, నీరుపోసి, పెంచేది, కష్టపడి సేవ చేసేది - పిలువబడిన సేవకులేగాని (మత్తయి 22:14) ఏర్పరచబడిన సేవకులుకాదు (2 కొరింధీ. 11:4, 13-15; 1 కొరింధీ. 3:1-18; మత్తయి 7:13-23; లూకా 13:23-24; 18:1-8). ఎప్పుడూ ప్రజలకు అనుకూలంగా బోధిస్తున్నందున (2 తిమోతి 4:1-4 6; మత్తయి 13:24-25, 39; 12:26; 2 కొరింధీ.11:4, 13-15), అన్ని రకాల బోధలు అందు బాటులో ఉన్నందున, చిన్న చర్చ్ లను పడగొట్టి పెద్ద చర్చ్ లుగా కట్టుచున్నారు. ఆత్మ లేకున్నా (రోమా 8:9; యూదా19), ఆత్మీయ పునాది అసలు లేకున్నా (1 కొరింధీ.15:19; రోమా 15:20), అణు బాంబ్ పడినా "యావె" వారిని ఆరాధించొచ్చు అన్నవిధంగా ఈనాడు మందిరాలను కట్టుచున్నారు. ఏమైతేనేమి తగిన సమయంలో (1 కొరింధీ. 16:9) కోతపనివారు అనగా ఏర్పరచబడిన సేవకులు (యిర్మీయా 1:4-10; గలతీ. 1:6-24; 2:1-10; 1 థెస్సలో. 2:1-14) 4234 బి.సి కి ముందు ఏర్పర్చబడిన వారిని సమకూర్చుటకు (ఎఫెసీ. 1:3-13 (1 థెస్సలొ. 1:4-10; 2:13-14) అనగా పంట పండాక కోయటానికి వస్తారు (అపో.కా. 4:27-28; 18:24-28; మత్తయి 22;14; యోహాను 4:35-38). “జీవగ్రంధంలో పేర్లు వ్రాయబడినవారు” సమయం వచ్చేవరకు జత గాళ్ళ మందలలో మేయవలసిందే తప్పదు (ప.గీ. 1:7; 1 కొరింధీ. 3:1-9; 11:17-19; 2 కొరింధీ. 10:5-18; 11:4, 13-15; మార్కు 9:38-40). ఏర్పరచబడిన సేవకులు అనగా కోత పనివారు వచ్చాక మందలయొక్క అడుగు జాడలను అనగా దేవుని రాజ్యాన్ని అనగా ఏర్పర్చబడిన ప్రజలను, నీతిని అనగా ఆజ్ఞలను పాటించు వారిని (మత్తయి 6:30-34; ద్వి.కా. 6:25), అపొస్తలుల బోధను (ప.గీ. 1:8; 1 కొరింధీ. 2:18), అనుకూలమైన బోధలను (మార్కు 7:1-13; 1 థెస్సలో. 5:21), పరిశీలించి, దొంగలని నిర్ధారించి (అపో.కా.

17:10-12; ప్రకటన 2:1-2) సర్వ సత్యంలో నడుస్తారు (యోహాను 16:13-14; రోమా 16:17; 2 పేతురు 3:15-17). ఆజ్ఞలనే నీతి వస్త్రాలు వధువుకు మాత్రమే ఇవ్వబడినవి (ప్రకటన 19:8; ద్వి.కా. 6:25). ఇది క్రమమంటే (గలతీ. 5:25; మత్తయి 7:22-23; యెహెజ్కేల్ 11:19-21; 3:20-27)! అక్రమముగా అనగా స్వనీతి ప్రకారం నడిచే నేటి సంఘాలు (రోమా 10:1-3; ప్రకటన 2:9; 3:9) లేక క్రైస్తవులు దేవుని రాజ్యానికి ఏర్పర్చబడిన వారుకాదు (2 పేతురు 2:1-22; యూదా 4-19; 1 పేతురు 2:8). ఆయా అన్యుల ఆచారాలను పాటించుటను, ఆ ఆచారాలకు చెందిన భోజనమును తినుటను ఆత్మీయ వ్యభిచారంగా వ్రాయబడినది (ని.కా. 34:12-16). అందుకే "తాళి", రజస్వల, చుట్లు, బొట్లు, వాస్తు మొదలగు వాటి భోజనాలు, స్వలింగ - పెండ్లి భోజనాలు తినకూడదు. ఈనాడు పులిపిండిని అనగా భ్రష్టులను ఏ సంఘంలోనూ తీసివేయుటలేదు గనుక అందరు పులిచిపోయారు (2 తిమోతి 3:1-9; 1 కొరింథీ. 5:9-13; మత్తయి 16:5-12; గలతీ. 5:9; 1 కొరింథీ. 5:6; హెబ్రీ. 12:15). ప్రతీ సంఘంలోనూ దుర్బోధలున్నాయి అనగా పులిపిండి ఉంది (మత్తయి 16:5-12; గలతీ. 5:9; 1 కొరింథీ. 5:6; హెబ్రీ. 12:15). దాని ద్వారా "సంఘమంతా పాపం చేసినట్లే" నని గలతీ. 5:9; 1 కొరింథీ. 5:6-13 ఋజువుచేసాయి. ఆ పులిసిన పిండిని "చేదైన వేరు" అని హెబ్రీయియులకు 12:15లో వ్రాయబడినది.

చేదైన వేరు ఎలాఉంటుందో చూడండి. "యావె" వారు ఒక్కరేనని ప్రకటించారు (ని.కా. 20:1-17; ద్వి.కా. 6:4-6; యెషయా 43:10). కానీ ఆనాటి యూదులంతా "మెస్సియా" వారిని "యావె" వారని నమ్మలేదు. గనుక చేదైన వేరంటే ఏమిటో అర్థమైనదా? ఈనాడూ అదే జరుగుచున్నది. చాలా సంఘాలు "యావె" వారిని "మెస్సియా" వారని నమ్ముటలేదు. వీరంతా తమ పాపములలోనే ఉండి ఆనాటి యూదులవలె చనిపోవు చున్నారు (హెబ్రీ. 12:15; గలతీ. 1:6-10; 1 తిమోతి 1:3-11; 2 తిమోతి 3:13-15; యోహాను 8:24). ఆనాటి యూదులు "మెస్సియా" వారిని "యావె" వారని నమ్మితే “సంఘంలోనుండి” అనగా "సినగోగ్"ల నుండి అనగా "సాతాను సినగోగ్" లనుండి వెలివేస్తారని భయపడి నమ్మలేదు (యోహాను 12:38-43; 9:34; లూకా 7:30; 19:41-43; ఎఫెసీ. 1:3-13)? అందుకే ప్రతీ సంఘంలో అందరూ ఆయా కుల, మాతాచారాలతో పులిసిపోయి ఉన్నారు అనగా భ్రష్టులైయున్నారు అనగా ఆత్మీయంగా చనిపోయినారు (లూకా 19:27; 1 కొరింథీ. 11:17-34; 5:6; గలతీ. 5:9; హెబ్రీ. 12;15). అందుకే చాలా సంఘాలు - సాతాను సంఘాలై యున్నాయి (ప్రకటన 2:9; 3:9).

చేదైనవేరు ఎన్నివిధాలుగా ఉందో అర్థమైనదా? ఈనాటి సాతాను సంఘాలు అపొస్తలుల బోధను బోధించుట లేదు (1 తిమోతి 6:1-10). అందుకే 1 కొరింథీ. 5:6-8; లే.కా. 23:5-8 లోని పులియని రొట్టెల పండుగను పాటించాలని వ్రాయబడిఉన్నా - పాటించుటలేదు, 1 కొరింథీ. 16:7-9 లోని పెంతేకొస్తు పండుగను పాటించాలని వ్రాయబడిఉన్నా (1 కొరింథీ. 4:16 = మత్తయి 5:17; రోమా 3:31; 2 థెస్సలో. 2:15) - పాటించుటలేదు (రోమా 3:31; గలతీ. 2:14; అపో.కా. 26:23). అపో.కా. 18:21 కె.జె.వి లోని పర్ణశాలల పండుగను పాటించాలని వ్రాయబడిఉన్నా (లే.కా. 23:33-44) – పాటించుటలేదు. వాటిని యూదులే చేయాలి, అన్యులు చేయరాదంటున్నారు. చేదైన వేరు లక్షణాలు అర్థమగు చున్నవా? అన్యులు దేవుని గ్రంథంలో లేని "జనవరి 1" పండుగను చేయాలంటారు (రెండుతలల రోమీయుల దేవత పండుగ), కల్దీయుల దేవతకు చెందిన "ఈస్టర్ పండుగ" ను చేయాలంటారు, విద్యార్థుల చదువును చెడగొట్టే అన్యదేవుళ్ళకు చెందిన పండుగను "క్రిస్టమస్" గా డిసెంబర్ నెలంతా చేయాలంటారు, అపొస్తలులు పాటించని అర్థరహితమైన 40 దినాల లెంట్ చేయాలంటారు. "దేవుని గ్రంథానికి కలపరాదని, దేవుని గ్రంథమునుండి ఏమీ తీసివేయరాదని" చదివినా అవేమీ పట్టించుకోరు (ప్రకటన 22:18-19). ఏలయనగా వీరి పేర్లు జీవగ్రంథం లో వ్రాయబడిలేవు. అందుకే మీరెవరో మీకర్థంకావాలంటే "యావె గ్రంథం" ను బాగా చదవండి. మత్తయి 6:30-34; అపో.కా. 17:10-12; 1 థెస్సలో. 5:21; ప్రకటన 2:1-2; గలతీ. 2:14; రోమా 11:13-23 ప్రకారం మీరు జీవించకపోతే మీపేరు జీవ గ్రంథంలో లేనట్లే. అందుకే వాక్యాన్ని వక్రంగా త్రిప్పుకొని మీరంతా సాగి పోవుచున్నారు (2 పేతురు 3:15-17). కానీ అపొస్తలుల బోధలో మాత్రం ముందుకు సాగరు (2 తిమోతి 3:9). అపొస్తలుల బోధలో మీరున్నారో లేదో నేడైనా ఆలోచించండి. "యేసు" వారు ఎప్పుడు జన్మించారో తారీఖు లేదంటున్నారు, "యేసు" వారు ఎప్పుడు సేవ ప్రారంభించారో తారీఖు లేదంటున్నారు, "యేసు" వారు ఎప్పుడు సిలువవేయబడినారో తారీఖు లేదంటున్నారు, "యేసు" వారు ఎప్పుడు పునరుద్ధానుడైనారో తారీఖు లేదంటున్నారు. వీటి తారీఖులను మా వెబ్ సైట్ లోచూడండి. మీరు

కూడా లెక్కించుట నేర్చుకొండి. మర్మములు "వధువుకు మాత్రమే తెలియజేయబడతాయి - ప్రకటన 2:17; 19:8; 1 కొరింథీ. 2:10-15; 14:26-40; పిలిప్పీ. 3:12-20". సాతాను సంఘాలకు "మర్మములు - తెలియజేయబడవు - ప్రకటన 2:9; 3:9; లూకా 11:52". అయితే "జ్ఞానపు తాళపు చెవిని ఎత్తుకెళ్ళినందున" కొన్ని మర్మములు వారికి తెల్సు. అందుకే పేరు గాంచిన నేటి బోధకులంతా అపొస్తలుల బోధలలో కొన్ని చెప్పుకొంటూ - నిజమైన బోధకులుగా చలామణి అగుచున్నారు (మత్తయి 7:13-23; లూకా 11:52)! (1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12). అందుకే మా వెబ్సైట్ ను దర్శించి మీకున్న కొన్ని అనుమానములు తీర్చుకొండి. www.yhwhcalendar49.com లో, www.apostolicfoundation.com లో చూడండి. మిగిలిన అనుమానములకు ఇతర వెబ్ సైట్ లను కూడా చూడండి (1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12). దేవుని సంబంధులైతే పరిశీలించండి! కలిపి, చెరిపే బోధలు పెరిగినందున, తప్పుడు చరిత్రను బోధిస్తున్నందున, తప్పుడు క్రోనోలజి ఇస్తున్నందున, పేరుగాంచిన బోధకులంతా డబ్బుకు అమ్ముడుపోయి ప్రజలకనుకూలంగా బోధిస్తున్నందున, "అనుకూలమైన బోధలే - అపొస్తలుల బోధలుగా చలామణి అగుచున్నందున, చారిత్రిక సంఘటనలకు తప్పుడు తారీఖులను చెప్పుచున్నందున (హెబ్రీయులకు 5:11-14; 1 కొరింథీ. 3:1-18) చారిత్రిక రుజువులు కూడా తెలియజేయు చున్నాము (దానియేలు 12:4-12; 2 తిమోతి 4:1-4; 2:14-26; 1 థెస్సలో. 2:1-14; 5:21; గలతీ. 1:11-12; 1 కొరింథీ. 3:1-16; 14:20-40; 1 పేతురు 4:11; 1 తిమోతి 6:1-6). అవి

(1). 23 ఫిబ్రవరి 4234 బి.సి సాయంకాలం 6 గంటలకు "యావె" వారు సూర్య, చంద్ర, నక్షత్రాలను సృజించారు (ఆదికాండం 1:1-19). (2). 2656వ లూనీ సోలార్ సంవత్సరంలో ఇశ్రాయేలీయులు గురువారం రాత్రి 16 జూన్ 1579 బి.సి నాడు "ఈజిప్ట్" లో పస్కా పండుగను జరుపుకొన్నారు (ని.కా. 12:1-36). (3). 2696వ లూనీ సోలార్ సంవత్సరంలో ఇశ్రాయేలీయులు శనివారం రాత్రి 24 జూన్ 1539 బి.సి నాడు "గిల్గాల్" లో పస్కా పండుగను జరుపుకొన్నారు (యెహోషువ 5:10). (4). 4235వ లూనీ సోలార్ సంవత్సరంలో పూర్ణిమనాడు, బుధవారం రాత్రి 9 గంటలకు 10 నవంబర్ 1 బి.సి నాడు "యావె" వారు "యాషువ" గా బెత్లెహేములో జన్మించారు (మత్తయి 2:1-5; లూకా 2:1-7; 1 తిమోతి 3:16). (5). 4264వ లూనీ సోలార్ సంవత్సరంలో 32వ విడుదల సంవత్సరంలో బుధవారం ఉదయమందు 16 నవంబర్ సి.ఇ 29 నాడు "మెస్సియా" వారు సువార్త బోధించారు (లూకా 4:17-21; యెషయా 61:1-3). (6). 4267వ లూనీ సోలార్ సంవత్సరంలో పస్కా పండుగ లో 13 మే ఎ.డి/సి.ఇ 33, బుధవారం నాడు "మెస్సియా" వారు సిలువ వేయబడినారు (మార్కు 15:25; యోహాను 18:39-40; 19:31-42), 16 మే ఎ.డి/సి.ఇ 33 శనివారం సాయంకాలం 6 గంటలకు ముందు "మెస్సియా" వారు పునరుద్ధానుడైనారు (మత్తయి 28:1; 12:8-40). తప్పుడు తారీఖులు నిర్ణయించే బోధకులను, తప్పుడు లెక్కలు కట్టే భోదకులను ఏ ఫార్ములాను బట్టి లెక్కించారో ఋజువులు అడగండి. అప్పుడు ఎవరికి "పరిశుద్ధాత్మ" వరముందో గ్రహించండి. "యావె" వారి ఆత్మ నన్ను ప్రేరేపించినందున నేను ఋజువుచేయుచున్నాను (1 కొరింథీ. 2:7-15; 14:26-40; యోహాను 16:1-14; గలతీ. 5:25; పిలిప్పీ. 3:12-16; ద్వి.కా. 8:20; 29:29). యావె గ్రంథం" లోని మొత్తం చరిత్రను మా వెబ్ సైట్స్ (www.yhwhcalendar49.com / www.apostolicfounation.com) లో "JEWISH HISTORY" లోనూ, "YAHWEH'S CLOCK" లోనూ చూడండి (తీతు 1:!2-16; యూదా 10; యోహాను 3:20-21; 18:37-38).

తోటి సహోదరునికి బయలుపర్చబడినవి నిజమో కాదో పరిశీలించని బోధకులు, విశ్వాసులు - సర్ప సంతానం కాదా(1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12; 1 కొరింథీ. 2:7-15; 14:26-33; పిలిప్పీ. 3:12-16? కలిపి, చెరిపిన బోధలు మీకు తెల్సినా వాటిని విడచి ఇప్పటికీ మీరు బయటకు రాలేదు, ఇప్పుడైనా బయటకురండి లేకుంటే మీకు దానితోపాటు (ప్రకటన 17:5; 2:20-23) సి.ఇ 3136 తర్వాత శిక్ష తప్పదు (ప్రకటన 18:1-4). అనుకూలమైన, కలిపి, చెరిపిన బోధలలో కొన్ని మీకు తెలియజేయుచున్నాము. అపొస్తలుల బోధను బోధించని నేటి చిన్న, పెద్ద బోధకులంతా యూదా 12-19 ప్రకారం మీకు తెలియకుండానే మిమ్మును నరకమునకు తమ వెంట లాక్కొని పోవుచున్నారు (అపో.కా. 20:26-29). అనగా కలిపిన బోధలు, చెరిపిన బోధలు బోధించి మిమ్మును మంచి మాటలతో (ప్రసంగి 7:26) తమ వెంట లాక్కొని పోవుచున్నారు (అపో.కా. 20:26-29; తీతు 1:10-16; 2 తిమోతి 4:1-4; 2 కొరింథీ. 2:17; 4:1). మిమ్మును మంచి మాటలతో (ప్రసంగి 7:26) తమ వెంట లాక్కొని పోవు బోధలు ఇవే, అవి మీకు తెలిసినవే. అవునో, కాదో మీరు పరిశీలించండి (లూకా 15:30; సామెతలు 7:6-27; ప్రకటన 2:20; 18:20; 17:1-18). అవి

(1). "మరియ, బాల యేసు, యేసు, శిలువ" అనే విగ్రహాలు పెట్టుకొనాలని భోదిస్తూ తమ వెంట లాక్కొని పోవుచున్నారు. ఈ విధముగా చేయాలని "యావె గ్రంథం" లో వ్రాయబడి ఉందా? (2). "చిలకరింపు బాప్తిస్మము" వ్రాయబడి ఉందా? (3). "యావె, యాషువ మెస్సియా" అను రెండు నామములలో బాప్తిస్మము పొందాలని వ్రాయబడి ఉందా? (4). "దేవుడు, ప్రభువు, ఆమేన్" అనరాదని వ్రాయబడి ఉందా? (5). "జనవరి" నెల మొదటి నెల అని, డిసెంబర్ నెల 12వ నెల అని వ్రాయబడి ఉందా? లేక "ఆబీబు నెల మొదటి నెలని (ని.కా. 12:1; 13:1-4), ఆదారు నెల 12వ నెల అని వ్రాయబడి ఉందా? (ఎస్తేరు 3:7). " కలిపి చెరిపిన బోధలను పాటించే మీరు సర్ప సంతానమని ఋజువుకాలేదా (మత్తయి 3:7; 12:34; 23:33; 2 థెస్సలో. 2:9-12)? (6). "దినము లేక రోజు" మధ్యరాత్రి 12 గంటలకు ప్రారంభమగునని వ్రాయబడి ఉందా లేక సాయంకాలంనుండి (6 పి.ఎం) అని వ్రాయబడి ఉందా?

(7). మీ లెక్కల ప్రకారం ప్రతీ సంవత్సరం డిసెంబర్ నెలలో "మెస్సియా" వారు జన్మించినపుడు అక్కడ నుండి లెక్కించగా మీకు 3వ లేక 4వ నెలలో అనగా మార్చ్ లేక ఏప్రిల్ నెలలో "మెస్సియా" వారు "శిలువ వేయబడినట్లు" ఏ వాక్యాన్ని బట్టి లెక్కించుచున్నారు? అందుకే మొదట లెక్కించుట నేర్చుకొండి. దానియేలు 9:27 ప్రకారం "మూడున్నర సంవత్సరములు" పూర్తి అయిన తర్వాత "మెస్సియా" వారు "శిలువ వేయబడాలా? లేక "మూడు సంవత్సరముల మూడు నెలలకు" శిలువ వేయబడాలా? "గుడ్ ఫ్రైడే" ను రోమా కేలండర్ ప్రకారం లెక్కించాలా? లేక యూదుల కేలండర్ ప్రకారం లెక్కించాలా? ఎక్కడనుండి లెక్కించాలో ఎక్కడ వ్రాయబడినది? మీరు అమాయకులను మోసగించుటలేదా? మీరు మోసగాళ్లు కాదా? ఆలోచించండొకసారి (2 పేతురు 3:15-17). (8). 1 కొరింథీ. 5:6-8 లోని "పులియని రొట్టెల పండుగ" ను (లే.కా. 23:5-8; అపో.కా. 12:1-3)" చేయుటకు, 1 కొరింథీ. 16:7-9 లోని "పెంతెకోస్తు పండుగను చేయుటకు (అపో.కా. 2:1-21; లే.కా. 23:9-21), అపో.కా. 18:21 కె.జె.వి లోని "పర్ణశాలల పండుగ"ను చేయుటకు (లే.కా. 23:33-44) "యావె" వారి కేలండర్ ప్రకారము అనగా 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం (లే.కా. 25:8-9) లెక్కించక గ్రీకుల కేలండర్ ప్రకారం, హిందూ కేలండర్ ప్రకారం, NASA ప్రకారం తప్పుడు తారీఖులను నిర్ణయించే మీరు దొంగ బోధకులు కారా? మీకా 4:1-2 AD/CE 33-37 మధ్యలో నెరవేరి యుండగా, "సీయోను అంటే వధువు లేక సంఘం" అని గ్రహించక "ఇశ్రాయేల్" దేశంలోనుండే "ధర్మశాస్త్రం, యావె వాక్కులు" AD 33 నుండి బయలు వెళ్లునని నమ్మే మీరు పశుప్రాయులుకారా (తీతు 1:10-16; యూదా 10; మత్తయి 15:1-14; 23:28-36; లూకా 11:49-52)? దేవుని పండుగలను ఖచ్చితమైన తారీఖులలో చేయాలని వ్రాయబడి ఉంటే (ని.కా. 13:10; స.కా. 9:13), తప్పుడు తారీఖులలో చేయు మీరు సర్ప సంతానం కాదా (1 తిమోతి 4:1-2; 2 తిమోతి 3:1-9; 2 పేతురు 3:15-17)?

కనీసం కొంత ఆత్మీయ జ్ఞానాన్ని పొందుకొనాలంటే "Allegoric, Mysteries, Parables, Proverbs, Shadow, Symbolic" అనుదాని క్రింద www.yhwhcalendar49.com నుండి నేర్చుకొండి. గమనిక: మీతోటి సేవకులకు బయలు పరచబడిన ఉదాహరణకు నాకు బయలు పరచబడిన 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ (లే.కా. 25:8-9 = 1 కొరింథీ. 14:26-33; 2:7-15; పిలిప్పీ. 3:12-16; గలతీ. 5:25 మొ.వి) ప్రకారం పండుగ తారీఖులను అంగీకరించని మీరు ఎంత గొప్ప బోధకులైనా మోసగాళ్లు కాదా? దొంగ బోధకులు కాదా? ఒకప్పుడు మీలో "సౌల్" గారి వలే దేవుని ఆత్మ ఉండొచ్చు, అపొస్తలుల వలె మీకు ఒకే ఆత్మ లేనందున (1 కొరింథీ. 11:16; 2 కొరింథీ. 12:18; 13:8) మీరు భ్రష్టులైనట్లు అర్థమగుటలేదా (1 యోహాను 2:19)? మాలోనుండి బయలు వెళ్లిరి అంటే "అపొస్తలుల బోధలనుండి బయటకు వెళ్లిరి" అని అర్థము, ఔనా? కాదా? (2 తిమోతి 4:9-11-16; 2:14-26; 2 యోహాను 10-11; 1 తిమోతి 6:3-17). బోధకులైన మీరు మోసపోయారని, విశ్వాసులైన మీరుకూడా మోసపోయారని వాక్యం ఋజువు చేయుటలేదా (2 తిమోతి 3:1-17; 2 కొరింథీ. 11:4, 13-15)? మోసగించబడిన బోధకులేమి, మోసగించబడిన విశ్వాసులేమి 2 థెస్సలో. 2:7-13; మత్తయి 13:39-40; ప్రకటన 19:20; 13:8-14 లో వ్రాయబడిన ప్రకారం శిక్షించబడతారు. కనుక సాతాను "ఉరి" లో ఉన్న మీరు నేడైనా బయటకు వచ్చుటకు - మీకు దేవుడిచ్చిన ఆఖరి తరుణం ఇదేనేమో ఆలోచించండి (2 తిమోతి 2:24-26; ప్రసంగి 7:26; లూకా 19:27). ఇంకా చాలా ఉన్నాయి, ఇవి కొన్ని ఉదాహరణలే. అపొస్తలుల బోధలలో కొన్ని తెలియజేయుచున్నాము. "అపొస్తలుల బోధ" సాతాను పిల్లలకు (మత్తయి 13:25, 39) ఇష్టముండదు, సాతాను సేవకులకు ఇష్టముండదు (2 కొరింథీ. 11:4, 13-15) ఏలయనగా వారి తండ్రికి అనగా "సాతాను" కు ఇష్టముండదు (యోహాను 8:37-47). ఉదాహరణకు (1). "విశ్రాంతి దినమంటే -

ఇష్టముండదు - (మార్కు 2:27-28; లూకా 10:25-28; అపో.కా. 26:23; రోమా 3:31; గలతీ. 2:14; 5:3)". (2). పస్కా పండుగ, పులియని రొట్టెల పండుగ మొదలగు పండుగలంటే - ఇష్టముండదు - (1 కొరింథీ. 5:6-8). (3). అన్యుల ఆచారాలను పాటించరాదంటే - ఇష్టముండదు (కొలొస్స. 2:8, 20-22; గలతీ. 4:8-22; 1 పేతురు 4:1-4; ఎఫెసీ. 4:17-32). "అపొస్తలుల బోధంటే ఇష్టపడేది - కేవలం జీవగ్రంధం లో పేరున్నవారు మాత్రమే", ఏలయనగా వారు పుట్టక ముందే అనగా 4234 బి.సి ముందే వారి నీతిని, పరిశుద్ధతను, ప్రాణ త్యాగమును చూసి వారి పేర్లను జీవగ్రంధంలో "యావె" వారు వ్రాసినారు (అపో.కా. 10:34-36; ఎఫెసీ. 1:1-14; ని.కా. 32:32; లూకా 10:20; యిర్మియా 1:4-5; గలతీ. 1:15). దేవుని రాజ్యంలో అనగా “నిత్యజీవంలో ప్రవేశించుట” ఎంతకష్టమో, గ్రహించండి (ని.కా. 32:32-35; ద్వి.కా. 1:34-46; ఆ.కా. 6:5-22; 7:1-24; 1 పేతురు 3:20-21; స.కా. 14:24-38; యెహెజ్కేల్ 14:12-23; 18:24; 20:23-38; మత్తయి 7:13-14; లూకా 13:23-24; 12:32; రోమా 9:27; 11:1-7; 2 తిమోతి 1:15-18; 4:15-16). ఇశ్రాయేలీయులలో అనేకులు "బాప్తిస్మమిచ్చు యోహాను వారిని - ఏలీయా" వారని గ్రహించ లేకపోయారు (మత్తయి 17:9-13 = మాలాకీ 4:4-6). కొంతమంది మాత్రమే "బాప్తిస్మమిచ్చు యోహాను వారిని - ఏలీయా" వారని నమ్మి వెంబడించారు (యోహాను 5:33-36). ఆనాటి యూదులు "మెస్సియా వారిని - యావె వారని గ్రహించలేకపోయారు" (యోహాను 8:24). కొంతమంది మాత్రమే "మెస్సియా వారిని - యావె వారని నమ్మి వెంబడించారు" (యోహాను 8:31; అపో.కా. 1:15). ఈనాడూ అదే జరుగుచున్నది (1 కొరింథీ. 1:26-30).

సత్యం కోసం, సర్వ సత్యం కోసం, లేఖనాలను పరిశీలించేవారు మండలానికి ఒకరు లేక ఇద్ధరున్నారు (మత్తయి 18:20; 2 తిమోతి 1:15-18; 4:15-16; 1 కొరింథీ. 13:10). మిగిలినవారంతా తమకు నచ్చిన బోధలలో, నచ్చిన సంఘాలలో అనగా సాతాను మందిరాలలో భందించబడినారు (యెషయా 5:13-14; 42:22; యోహాను 8:44; 10:26). దీనినే "సాతాను చెర" అంటారు (2 తిమోతి 2:12-26; 3:6-7). నేటి సంఘాలన్నీ సత్యాన్ని నిరాకరించినందున దురాత్మచే బంధించబడినారు (2 థెస్సలొ. 2:9-12). నేటి ఇశ్రాయేలీయులు ఇంకా ఆ శాపం వలన (న్యాయాధిపతులు 2:1-6; స.కా. 33:56-57), చంపబడుచున్నారు. "హమాస్" వలన ఎంత మంది చనిపోయారో మీరు వింటున్నారుగా. దీనినిబట్టి "యావె వారు రోషం గల దేవుడు" అని అర్ధమగుటలేదా(యిర్మియా 25:29)? మీరు సత్యాన్ని నమ్మకపొతే 2 థెస్సలో. 2:9-12 ప్రకారం దురాత్మతో నింపబడి "అసత్యాన్ని - సత్యమని నమ్మి నశించిపోతారు". మీరు నీతిమంతులో, కారో ఆలోచించండి (రోమా 10:1-3; 1 థెస్సలొ. 3:8-10). పేరు, ప్రఖ్యాతులున్న నేటి అబద్ధ పోప్ లంతా, అబద్ధ ఫాదర్ లంతా, అబద్ధ అపొస్తులులంతా, అబద్ధ ప్రవక్తలంతా, అబద్ధ రెవరేండ్లంతా, అబద్ధ బిషప్ లంతా, అబద్ధ అన్నయ్యలంతా, అబద్ధ డాక్టర్లంతా, అబద్ధ బోధకులంతా, అపొస్తలులు బోధించిన బోధలేమీ బోధించుటలేదు గాని ప్రజలకు అనుకూలంగా (2 తిమోతి 4:1-4) బోధించి, ధన సంపాదనలో బిజీగా ఉన్నారు. ఒక రోజు ప్రసంగానికి కనీసం 50 వేల నుండి బేరం కుదిర్చే బ్రోకర్లున్నారు (మత్తయి 7:15-23; 24:4,5,11,24; 23:13-14; 33-39 = పిలిప్పీ. 3:17-20; 2 పేతురు 2:1-7). దురద చెవులు గల ప్రజలకు తప్పుడు బోధకులంటే ఏంతో ఇష్టం (2 తిమోతి 4:1-4; 1 తిమోతి 4:1-2; 2 కొరింథీ. 11:4, 13-15).

వీరంతా ఎన్నోమార్లు “ఇజ్రాయేల్” దేశం వెళ్లి వస్తున్నారే తప్ప ఏనాడూ "1 కొరింథీ. 5:6-8 లోని పండుగను గూర్చి మాట్లాడుటలేదు; అపో.కా. 18:21 కె.జె.వి లోని " – “యొక్క అర్ధం అనగా "రానున్న పండుగను "బహుసా పర్ణశాలల పండుగ" గూర్చి మాట్లాడుటలేదు. గలతీ. 2:14 ప్రకారం యూదుల వలె అన్యజనులు (యిర్మియా 31:31-33) "విశ్రాంతి దినమును పాటించాలని (ని.కా. 20:8-11; యెషయా 56:1-7; 66:222-23 = మార్కు 2:27-28 = రోమా 2:26-29; 3:31-33; 11:13-23; గలతీ. 5:3; కొలొస్స. 2:16-17; అపో.కా. 26:23; 1 తిమోతి 1:1-17), యూదుల వలె అన్యజనులు పస్కా మొదలగు పండగలను పాటించాలని [(1 కొరింథీ. 5:6-8 = పులియని రొట్టెల పండుగ; అపో.కా. 20:16 = పెంతేకొస్తు పండుగ = కోత పండుగ = వారముల పండుగ = ప్రధమ ఫలముల పండుగ)], యూదుల వలె అన్యజనులు కొంచెం వైన్, కొంచెం కల్లు త్రాగవచ్చని (ఆ.కా. 27:28-37; స.కా. 28:1-7; ద్వి.కా. 14:22-26; లూకా 7:33-35; 22:18; 1 తిమోతి 5:23), యూదుల వలె అన్యజనులు ప్రవిత్రమైన మాంసమును తినాలని (లే.కా. 11:1-47 = రోమా 14:14), యూదుల వలె అన్యజనులు పవిత్రమైన చేపలను, పవిత్రమైన కోళ్లను, పవిత్రమైన పక్షులను తినాలని అపపవిత్రమైనవి తినరాదని బోధించుటలేదు (యెషయా 66:17). ఏర్పరచబడిన యూదుల వలె అన్యజనులు నెల ప్రారంభ దినమును పాటించాలని బోధించుటలేదు (గలతీ. 2:14, 5:3; కొలొస్స. 2:16-

17; రోమా 3:31; అపో.కా. 26:23; 24:13-15; ఎఫెసీ. 3:1-6; 4:4-24; 1 కొరింథీ. 14:38). అభ్యంతర బండలను తీసుకొని (1 తిమోతి 4:1-5; రోమా 14:14-23 మొ.వి) అన్నీ తినవచ్చని వాక్యమును వక్రంగా త్రిప్పుకొని నశించి పోవుచున్నారు (యిర్మియా 6:16-21; యెహేజ్కెల్ 3:20; 1 పేతురు 2:8; 2 పేతురు 3:15-17; యిర్మియా 31:31-33; కొలొస్స. 2:16-17; అపో.కా. 15:12-29; 26:23; రోమా 3:31). ప్రజలకొరకు, ప్రజలకు నచ్చే, ప్రజలు మెచ్చే, దేవుని గ్రంధంలోలేని, అపొస్తలులు బోధించని పండుగలను అనగా జనవరి 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్టమస్ మొ.వి చేస్తున్నారు (గలతీ. 1:6-10). అందుకే శాపగ్రస్తులై, గ్రుడ్డివారై, దురాత్మతో ముద్రించబడి (గలతీ. 1:6-10; మత్తయి 15:12-14; 23:14; 2 థెస్సలొ. 2:9-12) నరకానికి నడచుచున్నారు, నడిపిస్తున్నారు (అపో.కా. 20:29-31; యెషయా 9:15-16; ప్రకటన 12:4).

కొలొస్సయులకు 2:16-17 లో ఆవు, గొఱ్ఱె, మేక, ఎద్దు లనునవి (1 తిమోతి 4:1-5; రోమా 14:6 = లే.కా. 11:1-47) "బలి అర్పించినవి అయితే వాటిని తెలియక తిని - తీర్పు తీర్చుటకు" అవకాశం ఇవ్వవద్దని, ఎక్కువ వైన్ గాని, కల్లు గాని త్రాగి "తీర్పు తీర్చేటట్లు" అవకాశం ఇవ్వకుండా కొంచెం త్రాగాలని (1 తిమోతి 5:23; లూకా 7:33-35), "తీర్పు తీర్చేటట్లు" పండుగలను తప్పు తారీఖులందు చేయవద్దని (1 కొరింథీ. 5:6-8), తప్పుడు తారీఖునందు "నెల ప్రారంభమును (అమావాస్య అనేది తప్పుడు తర్జుమ)" చేస్తే తీర్పు తీర్చుతారని కనుక "తీర్పు తీర్చేటట్లు" "నెల ప్రారంభమును" చేయరాదని (రోమా 3:31; అపో.కా. 18:21 కె.జె.వి), తీర్పు తీర్చేటట్లు "విశ్రాంతి దినము" పాటించరాదని అనగా ఆ దినమందు కొనరాదని, అమ్మరాదని (మార్కు 2:27-28) వ్రాస్తే, వాటి నిజ స్వరూపం "క్రీస్తు" లో ఉందంటే 1000 ఏండ్ల పాలనలోనూ పాటించాలని అర్థమయ్యేటట్లు వ్రాస్తే (2 తిమోతి 3:13-15) "అవి కొట్టివేయబడినవని" వక్రంగా త్రిప్పి మోసగించుచున్నారు, ఆత్మీయంగా నశించి పోవుచున్నారు (2 పేతురు 3:15-17). 1000 ఏండ్ల పాలనలోనూ పాటించాలి - యెషయా 66:17; 66:22-23; జెకర్యా 14:16-17; యెహేజ్కేల్ 45:18-25; 46:14; లూకా 22:29-30.

మీరు ఎవరి ద్వారా నేర్చుకొంటున్నారో ఆలోచించుకోండి (2 తిమోతి 3:1-15). ఆదాము, హవ్వలకు దగ్గరలో మంచి, చెడ్డల తెలివినిచ్చే వృక్షమున్నట్లే, దానిని "యావె" వారు నాటినట్లే దగ్గరలోనే "అనుకూలమైన అబద్ధ బోధలన్నీ" ఉన్నాయి (2 పేతురు 2:1-3; 1 యోహాను 4:1-6; 2:19; అపో.కా. 20:26-32). అర్థమైనదా? మీకు నచ్చిన అనుకూలమైన అబద్ధ బోధలను, మీరు మెచ్చే అబద్ధ బోధకులను విడచి, ప్రధానం చేయబడిన కన్యక వలె అనగా "షూలమ్మీతి" వలే మీరు మీ ప్రియుణ్ణి వెదకండి అనగా సత్యాన్ని, సర్వ సత్యాన్ని వెదకండి (యోహాను 16:13-14; పరమగీతములు 3:1-2; 2 థెస్సలో.2:13-17). అప్పుడే మీ ప్రాణప్రియుడు మీకు ఎదురు వస్తాడు (ప. గీ. 3:4; లూకా 19:1-10; 18:28-30). అలాకాదని అబద్ధ బోధలు బాగున్నాయని వెంబడిస్తే మీ ప్రాణప్రియుడు మీరు పిలిచినా పలుకడు (ప.గీ. 5:6). పైగా అభ్యం తర బండలనే వాక్యాలున్నాయి, ఇవి దేవుని వాక్యాలే కానీ ఇవి గురుగులనే సాతాను సంతానాన్ని ఆత్మీయంగా చంపేస్తాయి (2 థెస్సలో.2:9-12). ఇవి మిమ్మును గుద్దినా, మీరు వీటిని గుద్దినా మీరు తునకలైపోతారు అనగా అబద్ధ బోధలకు చెరపట్టబడిపోతారు (1 తిమోతి 4:1-2; యెషయా 5:13; 42:22; కొలొస్స. 2:8; 2 తిమోతి 2:14-26; 3:1-13; ప్రసంగి 7:26; సామెతలు 5:3, 8; 7:5-27; 22:14; యిర్మియా 6:16-21; యెహేజ్కేల్ 3:20; రోమా 9:33; యోహాను 20:17-18; 1 పేతురు 2:8). దేవుడు పైరూపాన్ని చూడడు, అంతరంగాన్ని చూస్తాడు (1 సమూయేల్ 16:8-10). అది నిజమే గాని అది మీరు అనుకొన్నట్లు కాదు, వాక్యాన్ని వక్రంగా త్రిప్పుకొని చదువులేనివారు, మేధావులు ఎంతోమంది నశించిపోయారు (2 పేతురు 3:15-17).

ఆత్మీయంగా మీరు ఇంకా బ్రతికిఉంటే నేడైనా లేఖనాలను పరిశీలించండి (యోహాను 5:38-47; మత్తయి 6:30-34; అపో.కా. 17:10-12; 1 థెస్సలొ. 3:8-10; 5:21). “ఇలా వ్రాయబడినదని” సాతాను వాక్యాన్ని "మెస్సియా" వారికి చూపిస్తున్నాడు (మత్తయి 4:3-11). “ఇలాకూడా” వ్రాయబడినదని "మెస్సియా" వారుకూడా సాతానుకు వాక్యాన్ని చూపిస్తున్నారు (మత్తయి 4:3-11). ఈ వాక్యం సత్యసంబంధులకు మాత్రమే అర్థమగుతుంది (1 తిమోతి 1:3-11; యోహాను 3:18-21; 18:37-38). "ధర్మశాస్త్రాన్ని కొట్టివేసాడు, ఎత్తివేసాడు" (ఎఫెసీ. 2:13-14; కొలొస్స. 2:13-16, మొ.వి) అని నమ్మేవారంతా 1 కొరింథీ. 5:6-8 లోని "పండుగను అనగా పులియనిరొట్టెల పండుగను" పాటించాలని వ్రాయబడినా, ధర్మశాస్త్రంలోనివి ఆజ్ఞలను పాటించాలని వ్రాయబడినా (మత్తయి 23:23; లూకా 20:25; 1 తిమోతి 1:3-11) పాటించుటలేదు

(రోమా 3:31; గలతీ. 5:3). అలాగే ఏర్పరచబడిన యూదులను పోలి నడవాలని వ్రాయబడినా (గలతి. 2:14), అన్యులు ఏర్పరచబడిన యూదులకు అంటుకట్టబడినారని వ్రాయబడినా (రోమా 11:13-23), అపొస్తలుల బోధలోనూ, సహవాసములోను ఉండాలని వ్రాయబడినా (అపో.కా. 2:36-47) నడచుటలేదు. కారణమేమనగా వీరంతా జలప్రళయంలోని ప్రజలను పోలి యున్నారు (మత్తయి 3:7; 13:39; 23:33; యోహాను 5:44; 7:17-19; 8:24-47 మొ.వి). వీరంతా పిలువబడినవారు (మత్తయి 22:14; లూకా 14:24). అర్థమైనదా? “ఏర్పర్చబడినవారే” అబద్ధాన్ని విడచి “సత్యాన్ని కొంతకాలం ఆయా సంఘాలలో ఉండి వెంబడిస్తారు” (యోహాను 5:33-35), చివరిగా కోత పనివారిద్వారా విని, చదివి, గ్రహించి (యెషయా 43:10-12; అపో.కా. 18:24-28) “సర్వసత్యాన్ని వెంబడిస్తారు” (యోహాను 4:35-38; 1 కొరింథీ. 13:10), ఆత్మద్వారా నడిపించ బడతారు (అపో.కా. 18:24-28), సంపూర్ణులగుటకు ముందుకు సాగిపోతారు (యోహాను 16:8-14; హెబ్రూ. 6:1-3). చివరిగా నిత్యజీవాన్ని పొందుకొంటారు.

అనుకూలమైన బోధలలో నడువక సత్యాన్ని, సర్వ సత్యాన్ని వెంబడిస్తూ (హెబ్రూ. 12:14-29), అపొస్తలుల బోధలో నడిస్తే - నిత్యజీవాన్ని పొందుతారు (2 తిమోతి 3:14-15; 1 తిమోతి 4:16). అనుకూలమైన బోధలలో నడిస్తే నరక శిక్షను పొందుతారు (1 తిమోతి 1:3-7; పిలిప్పీ. 3:17-20). మీరు 4234 బి.సి ముందు ఏర్పర్చబడినవారైతే సత్యాన్ని గ్రహించండి (ఎఫెసి. 1:3-12; 2 థెస్సలో. 1:3-12; ఫిలిప్పి. 3:15-20; తీతు 1:5; హెబ్రూ. 6:1-3; యోబు 36:33; 1 కొరింథీ. 4:1-5). మీకు అబ్రాహాము వారికున్న, ఇస్సాకు వారికున్న, యాకోబు వారికున్న, సారా వారికున్న (1 పేతురు 3:1-6), రూతు వారి కున్న (రూతు 1:16-17), దావీదు వారికున్న (2 రాజులు 18:1-3) గుణములుంటే (అపో.కా. 10:1-36), నిత్యజీవాన్ని పొందుకొనగలరు, లేకుంటే మీవల్ల కాదు (మత్తయి 7:13-14; లూకా 13:23-24). మీకు ఆత్మ ప్రేరేపణ ఉంటే (అపో.కా. 18:24-28), లేఖనాలను పరిశీలించండి (యోహాను 3:21, 5:39-47,18:38; అపో.కా. 17:10-12; ప్రకటన 2:1-3). "నీ జనమే - నా జనమని" మీరు చెప్పగలరా (రూతు 1:16)? మీరు "తాళి, చుట్లు, బొట్లు, గాజులు" నేటికీ తీసివేయలేక పోయారే. మీలాంటివారిని "యావె" వారు తన నిత్య రాజ్యమునకు ఎన్నుకున్నారని నమ్మీట - మిమ్మును మీరు మోసగించుకొనుట కాదా(2 తిమోతి 3:1-9, 13-17; 2:20-26)?

(1). "......... అయన రాజ్యమును (అనగా 4234 బి.సి కి ముందు ఏర్పర్చబడిన పరిశుద్ధప్రజలను = ఎఫెసీ. 1:3-13; మత్తయి 6:9-10; ప్రకటన 5:9-10; 21:3; లూకా 12:30-33; ఎఫెసీ. 3:1-6; 2 కొరింథీ. 6:16-18), నీతిని (అనగా ఆజ్ఞలను పాటించే పరిశుద్ధప్రజలను = ద్వి.కా. 6:25; మత్తయి 5:6; 1 కొరింథీ. 7:19; 14:37; అపో.కా. 26:23; ప్రకటన 12:17) మొదట వెదకుడి ..... మత్తయి 6:30-34. మీరు వెదకుచున్నారా? (లూకా 10:28)? లేకుంటే మీరు ఏర్పర్చబడినవారుకాదు (1 కొరింథీ. 15:19; గలతీ. 6:3-16). (2). సమస్తమును (అనగా సమస్త బోధకులను, సమస్త బోధలను) పరీక్షించి మేలైనదానికి చేపట్టుడి (అంటే ఇప్పటివరకు తెల్సిన “అపొస్తలుల బోధ” ప్రకారం నడవాలి - పిలిప్పీ. 3:12-17; గలతీ. 5:25; అపో.కా. 2:42; 17:10-12) - 1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12; ప్రకటన 2:1-3.

మీరు ఆలా చేస్తున్నారా (లూకా 10:28)? లేకుంటే మీరు ఏర్పర్చబడినవారుకాదు (1 కొరింథీ. 15:19; గలతీ. 6:3-16). (3). ".....రక్షణ పొందువారు కొద్దిమందేనా? అని ఆయననడుగగా ............అనేకులు ప్రవేశింపజూతురు గాని వారి వల్లకాదని మీతో చెప్పుచున్నాను (లూకా 13:23-24). కారణమేమనగా అనేక శ్రమలు అనుభవించి దేవుని రాజ్యాన్ని పొందాలి - అపో.కా. 14:22; హెబ్రీ. 12:5-12; మత్తయి 13:20-22. (4). "ద్రోహి" (ఉదాహరణకు ఈనాటి ప్రజలు పలికే సైకో, వెదవ, మెంటల్, పిచ్చ, క్రాక్ మొ.వి.) అని చెప్పువాడు "నరకాగ్నికి" లోనగును - మత్తయి 5:22. (5). తన సహోదరుని ద్వేషించువాడు చీకటిలో ఉండి, చీకటిలో నడచుచున్నాడు ...... (అనగా సత్యాన్ని లేక సర్వ సత్యాన్ని వెంబడించేవానిని ద్వేషించువాడు అని అర్థము, ఈనాడు ఇదే జరుగు చున్నది - అపొస్తలుల బోధను బోధిస్తున్నందున చాలామంది మమ్మును ద్వేషిస్తున్నారు - లే.కా. 26:14-16) - 1 యోహాను 2:7-11. మీరు ఆలా చేస్తున్నారా (లూకా 10:28)? (6). ......... నీతిని జరిగించు ప్రతివాడు ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదుము - 1 యోహాను 2:29.

(7). తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు - 1 యోహాను 3:10 ; 4:7-13; 20-21; 5:1-5. మీరు ఆలా చేస్తున్నారా (లూకా 10:28)? మనకళ్లముందు కనిపించేది "సహోదరుని

ద్వేషించువారే". (8). తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు - 1 యోహాను 3:15. (9). మోహపు చూపుతో చూచుట వ్యభిచారమగును (మత్తయి 5:27-30), తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసుకొనువాడు తాను విడనాడిన ఆమె విషయమై వ్యభిచరించినవాడగును. మరియు స్త్రీ తన పురుషుని విడనాడి మరియొకని పెండ్లిచేసుకొనినయెడల ఆమె వ్యభిచరించినదగునని వారితో చెప్పెను - మార్కు 10:11-12." ......విడనాడబడినదానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు" - మత్తయి 5:32. (10). ప్రతీ సంఘంలోనూ లోపముగా ఉన్నవాటిని దిద్దాలి (తీతు 1:5-9) అనగా ఆభరణాలను తీసివేయాలి, గెడ్డం, మీసములు గొరిగించరాదు, మలము తినే కోళ్లను తినరాదు, ఫారం కోళ్లను తినరాదు, మొ.వి. మీరు ఆలా చేస్తున్నారా (లూకా 10:28)? (11). శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతి కంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను - మత్తయి 5:17. మొ.వి . (12). అయోగ్యులను తీసివేయాలి, మచ్చ, ముడత, మొ.వి ఉండరాదు, చేద్రైన వేరు ఉండరాదు, అనుకూలమైన బోధలలో నడువరాదు - మీరు ఆలా చేస్తున్నారా (లూకా 10:28)? లేకుంటే మీరు ఏర్పర్చబడినవారుకాదు - చదవండి 1 కొరింథీ. 15:19; గలతీ. 6:3-16; 1 కొరింథీ. 5:6-13; ఎఫెసీ. 5:25-32; హెబ్రీ.12:14-17; 2 తిమోతి 4:1-4; 3:1-5; గలతీ. 5:9; 1 థెస్సలో. 2:1-14; గలతీ. 1:6-10; 2:5 మొ.వి. మీరు పిలువబడినవారో లేక ఏర్పర్చబడినవారో - మీరే ఆలోచించుకొండి - గలతీ. 5:1-26; యాకోబు 4:1-11; హెబ్రీ. 12:1-16. చాలా క్రైస్తవ సమాజాలలో లేక చర్చ్ లలో "ఆభరణాలను" తీసివేయమని బోధించరు అనగా లోపముగా ఉన్నవాటిని దిద్దరు (తీతు 1:5-16), ఏలయనగా "అనేక స్త్రీ" లకు ఆభరణాలంటే మిక్కిలి ఇష్టం (2 తిమోతి 3:1-15; యాకోబు 4:1-4, 17; 1 కొరింథీ. 12:24-25; 13:10).

"స్త్రీలు" దేవుని కంటే ఎక్కువగా ప్రేమించేది "ఆభరణాలు", లిప్స్టిక్ (2 తిమోతి 3:4-5), ఆతర్వాత "ఆచారాలు". ఈ ఆచారాల్లో లిప్స్టిక్, వస్త్రధారణ తో పొందే ఆనందం ఇంత అంత కాదు. ఇలాంటి స్త్రీలకు "వాక్యం" కావాలా (ఆ.కా. 1:27; ని.కా. 33:1-6; 1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6)? "స్త్రీలను ఆభరణాల విషయంలో" దిద్దాలని ప్రయత్నిస్తే "స్త్రీ లంతా వేరొక సంఘానికి పోతారనే భయం"! ఎందుకు దిద్దడంలేదో (తీతు 1:5; 1 తిమోతి 3:15) అర్ధమైనదా? - పిలిప్పీ. 3:17-20; 2 తిమోతి 1:15-18; 4:16? (గమనిక: "దేవుడు పైరూపాన్ని చూడడు" అని అనుకునేవారు (1 సమూయేలు 16:7; గలతీ. 2:6) "పచ్చబొట్లు" పొడుచుకోవద్దని, గెడ్డాన్ని గొరకరాదని, మందిరంలో పురుషుడు ముసుగు (లేక కిప్ప) ధరించరాదని, స్త్రీ ముసుగు ధరించాలని, అన్యుల వలె బట్టలు ధరించరాదని ఎందుకు ఆజ్ఞాపిస్తారు? (లే.కా. 19:27-28; 1 కొరింథీ. 11:1-16; జెఫన్యా 1:1-8). సృష్టికర్త "యావె" వారి చెవులకు, ముక్కుకు చిల్లులు లేవు అందుకే మానవులంతా చెవులకు, ముక్కుకు చిల్లులు లేకుండా పుట్టుచున్నారు అర్ధమైనదా? కావున ఎంతో నీతి, పరిశుద్ధత ఉన్నా ఆభరణాలను ధరించేవారు సర్పసంతానమే తప్ప దేవుని ప్రజలు కాదు, ఇలాంటివారిని దేవుడు తన రాజ్యానికి ఏర్పర్చుకొనలేదు.

అలాగే ఆభరణాలను తీసివేసి "నీతి" లేకున్నా, "క్రిస్టియన్ సర్టిఫికెట్" లేకున్నా, సంపూర్ణత లేకున్నా, సర్పసంతానమే తప్ప దేవుని ప్రజలు కారు. ని.కా. 3:22 అనేది ఒక బలమైన అభ్యంతర బండ. ఉదాహరణకు ని.కా. 3:22 ను ని.కా. 11:1-2; ని.కా. 33:1-6; 1 పేతురు 3:1-6; 1 తిమోతి 2:9-10 లతో పోల్చండి. అభ్యంతర బండలు తగిలి మీరు బ్రతికినారా? చనిపోయినారా?అయోగ్యు లను "యావె" వారు తన రాజ్యమునకు "జగత్తు పునాదికి ముందు ఏర్పర్చుకొనలేదని అర్ధమగుచున్నదా? లేదా?" - ఎఫెసీ. 1:1-14; ఆ.కా. 1:27. అలాగే "అన్యుల ఆచారాలను" పాటించరాదని బోధించరు ఏలయనగా "అన్యుల ఆచారాలంటే" (బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి/రజస్వల, శ్రీమంతం, పెండ్లి ఆచారాలు మొ.వి) అనేకులకు మిక్కిలి ఇష్టం (1 పేతురు 4:1-4; ఎఫెసీ. 4:17-24; గలతి. 4:8-11; కొలొస్స. 2:8, 20-22; లే.కా. 18:1-5). "అన్యుల ఆచారాలను పాటించవద్దని" బోధిస్తే వేరొక సంఘానికి పోతారనే భయం! అందుకే అన్ని సంఘాలలోను అన్యజనుల ఆచారాలు పాటించుట సర్వ సాధారణమైనది. అనేకులకు "రిజర్వేషన్" పోతుందని భయం. క్రిస్టియన్ సర్టిఫికెట్ " ఎం.ఆర్.ఒ" నుండి పొందమని బలవంతము (గలతీ. 2:14) చేయరు గాని సకల అన్యుల ఆచారాలు పాటించాలని బలవంతం చేస్తారు (ఉదాహరణకు పెండ్లి చేసేటప్పుడు, చచ్చినపుడు ఇచ్చే సలహాలు వింటే మీకు తెలుస్తుంది). ఎంతో నీతి, పరిశుద్ధత ఉన్నా "క్రిస్టియన్ సర్టిఫికెట్" లేకుంటే "పస్కా అనగా ప్రభురాత్రి భోజనం" తినుటకు అర్హత లేదంటే "క్రిస్టియన్ సర్టిఫికెట్" లేని వారంతా వేరొక సంఘానికి పోతారు. అందుకే ప్రజలకు అనుకూలంగా బోధించి,

“వీరు - వారు సాతానుతో” ముందుకు సాగి పోయుచున్నారు (యూదా 3-13; యెహేజ్కేల్ 14:11; 1 తిమోతి 4:1-2; 2 పేతురు 2:1-7; మత్తయి 13:39-41; 15:13-15; మార్కు 9:38-42; లూకా 11:52; యిర్మియా 6:16-21; అపో.కా. 26:23; రోమా 3:31; గలతీ. 2:14). "మంచి చెడ్డల తెలివి నిచ్చే చెట్టు పండంటే" మన ఆది తల్లి కెంత ఇష్టమో" (ఆ.కా. 2:17; 3:11-13), అలాగే "భార్య మాట కాదనలేక తినేయడం ఆది తండ్రి కెంత ఇష్టమో" అలాగే ఈనాటి ప్రజలకు రొయ్యలు, పీతలు, సొర్రలు, నాటు కోడి మాంసం, వాటి గ్రుడ్లు, పారం కోడి, వాటి గ్రుడ్లంటే ఎంతో ఇష్టం! అయ్యో పాపం! ఇవి హేయమైనవి వీటిని తినరాదని వ్రాయబడినది (లే.కా. 11:1-47; 20:22-25; యెహేజ్కేల్ 22:26-28). ఆ ఆజ్ఞలు యూదులకే అంటారు మీరు. ఐనా సర్ప సంతానమంతా ఏకమై యెషయా 66:17 అన్యులకు కాదు యూదులకే అంటున్నారు. చదవండి అపో.కా. 26:23; 24:14-15; రోమా 2:26-29; 3:31; 11:13-23; 14:14; 1 తిమోతి 1:1-11; గలతీ. 2:14 మొ.వి.

హేయమైనవి తినవద్దని ఖండిస్తే నేటి "క్రైస్తవులంతా దగ్గరలోని సంఘానికి పోతారు". అందుకే ప్రజలకు నచ్చినట్లు బోధిస్తున్నారు. ఎందుకు ఖండించుటలేదో అర్ధమైనదా? ఇశ్రాయేలీయులలోనే కొద్ది మంది మాత్రమే నీతిమంతులున్నారు (యోహాను 7:19; రోమా 9:27-33; లూకా 12:30-33). "అందరికీ ఒక్కటే బోధని - మరచిపోవద్దు" (1 కొరింథీ. 7:17-19; 2 కొరింథీ. 4:3; 12:18; 13:8; యూదా 3; మత్తయి 28:20). రొయ్యలను (యెషయా 66:17 = అపో.కా. 10:9-22; 26:23; 15:12-29; రోమా 14:14), సొరలను, పీతలను, మలము తినే నాటు కోళ్లను, మలము తినే పారం కోళ్లను, వీటి గ్రుడ్లను తింటూ కేవలము "యావె" వారు తినిన (ఆ.కా. 18:7-8), తినబోవు ఆవు మాంసమును (లూకా 22:28-30) నిషేధించేవారిని "యావె" వారు తన రాజ్యమునకు జగత్తు పునాదికి ముందు ఏర్పరుచుకొనలేదని గ్రహించండి (ఎఫెసీ. 1:1-14; 2 తిమోతి 2:13; 1 పేతురు 1:1-24; 2:4-25). "యావె" వారు నిన్న, నేడు, రేపు ఒకే రీతిగా యున్నారు.

"యావె" వారి ఆజ్ఞలను పాటించలేదని తన ప్రజలైన "ఇశ్రాయేలీయులను" ఆకలితో శిక్షించలేదా? “మావి” తినిపించలేదా? 70 సంవత్సరాలు బబులోనుకు 608 బి.సి నుండి 538 బి.సి వరకు "చెర" గా పంపలేదా? మళ్ళీ 1813 సంవత్సరాలు అనగా ఎ.డి 135 నుండి ఎ.డి 1948 వరకు సర్వదేశాలలోకి చెర గా పంపలేదా? సుమారు 1 కోటి 30 లక్షల మందిని హోలోకాస్ట్ లో చంపలేదా? ఆలోచించండి ముందు ఇశ్రాయేలీయులను శిక్షిస్తున్నారు ఆతర్వాత అందరిని శిక్షిస్తారు (యిర్మియా 25:29; యాకోబు 5:1-5; మత్తయి 5:22; 10:14-15; 11:20-24; 1 కొరింథీ. 10:6,11; యూదా 4-13; 2 పేతురు 2:1-7). కోట్లకొలది దూతలతో స్తుతించబడే రోషం గల దేవుడైన "యావె" వారు తన పోలికను చెడగొట్టే వారిని అనగా చెవులకు, ముక్కుకు చిల్లులు పెట్టే వారిని, తన రూపమును అనగా మగరూపమును ఆడరూపంగా మార్చేవారిని అనగా ఆడంగితనము గలవారిని (గెడ్డం, మీసములు గొరిగించుకొనేవారిని), తాను తినిన, తినబోవు "ఆవు మాంసమును" నిషేధించేవారిని, తన ఆజ్ఞలను అసహ్యించుకొనేవారిని (ఉదాహరణకు పచ్చబొట్లు కు బదులు గోరింటాకు, టాటూ వేచుకొనేవారిని, మందిరములో ముసుగు లేక టోపీ లేక కిప్ప ధరించే మగవారిని, మందిరములో తలమీద ముసుగు వేసుకొనని స్త్రీలను మొదలగు వారిని) తన రాజ్యంలో ఉండుటకు లేక నిత్యజీవంలో ఉండుటకు భూమికి పునాదులు లేనప్పుడు ఏర్పరుచుకొనలేదని అర్ధమగుటలేదా? ఆలోచించండి (2 తిమోతి 3:13-14).

ఎంతో నీతి, పరిశుద్ధత గలవారిని, ప్రాణాలనైనా ఇవ్వగలవారిని మాత్రమే "యావె" వారు ఎన్నుకున్నారని గ్రహించండి (అపో.కా. 10:34-35; 2 థెస్సలో. 1:3-12; ప్రకటన 12:11; హెబ్రీ. 11:16, 38). ఈనాడు ఎక్కడ చూచినా కంపించేవి కలిపిచెరిపిన బోధను వెంబడించే సంఘాలే లేక సాతాను సమాజమందిరాలే ఎందుకనగా సాతాను తన మందిరాలను తన సేవకులచే కట్టుచున్నాడు (మత్తయి 7:13-22; 13:36-43; 12:26-27; 2 కొరింథీ. 11:4, 13-15; ప్రకటన 2:1-3; 2:9; 3:9). ఏర్పరచబడిన వారు ఎక్కడెక్కడో ఉంటారు (మత్తయి 5:120; 7:13-14; 18:20; లూకా 12:32; లూకా 13:23-24). సత్యాన్ని వెంబడించని వారిని, దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకనివారిని అసత్యాన్ని నమ్మునట్లు "యావె" వారు దయ్యపు ఆత్మను వారికి పంపుచున్నారు (మత్తయి 6:31-34; 1 థెస్సలో. 5:21లను ఎఫెసి. 4:11-15; 1 తిమోతి 6:3-10; తీతు 2:1; హీబ్రూ. 13:9; 2 పేతురు 2:1-4; 1 యోహాను 4:1-6; 2 థెస్సలో. 2:9-12 లతో పోల్చండి). ఎందుకు లేఖనాలను గ్రహించలేకపోయుచున్నారో కొన్ని సందర్భాలు తెలియజేయుచున్నాము. నీటిలో ముంచనవసరము లేదని చిలకరింపు కూడా బాప్తిష్మమేనని సాతాను తన సేవకులద్వారా

బోధించుచుంటే (2 కొరింథీ. 11:4, 13-15; ప్రకటన 2:1-3; 2:9; 3:9) ఎంతోమంది చిలకరింపు బాప్తిష్మం పొందుచున్నారు. ఇలాంటివారికి సమస్తమును పరిశీలించాలనే లేఖనాలు అవసరంలేదు (మత్తయి 6:31-34; 1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12). ఏలయనగా వీరిపేర్లు జీవగ్రంధంలో 4234 బి.సి ముందు వ్రాయబడిలేవు - ప్రకటన 20:15; లూకా 10:20. అందుకే లేఖనాలను పరిశీలించరు, ఏవి కొట్టివేయబడినవో గ్రహించలేక పోవుచున్నారు (2 కొరింథీ. 11:1-15). అలాగే 3 రోజులు అనగా 3 రాత్రులు, 3 పగళ్లు "మెస్సియా" సమాధిలో ఉండాలనే లేఖనాలను చదివినా గ్రహించలేక పోయుచున్నారు (మత్తయి 12:38-40; 27:63; యోనా 1:17). కారణం వీరికి అనుకూలమైన బోధలు, అనుకూలమైన బోధకులు కావాలి (2 తిమోతి 4:1-4; 1 తిమోతి 4:1-2). అందుకే విశ్రాంతి దినమునకు పూర్వదినమంటే "శుక్రవారం" అనుకొని సాతాను బోధలద్వారా మోసపోవుచున్నారు. 12 రకాలైన విశ్రాంతిదినాలున్నాయనుటకు లేఖనాలను పరిశోధించరు (మార్కు 15:42; లేకా. 23:4-6), దేవుని రాజ్యాన్ని (ప్రజలను), నీతిని (ఆజ్ఞలను) వెదకరు (మత్తయి 6:31-34), సమస్తాన్ని పరిశీలించరు (1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12). అందుకే "యావె" వారు వీరిని ఏర్పర్చుకొనలేదు (1 సమూయేలు 16:8-10), అందుకే వీరు లేఖనాలను పరిశీలించరు.

అందుకే వీరిపేర్లు జీవగ్రంధంలో 4234 బి.సి ముందు వ్రాయబడిలేవు. అర్ధమైనదా? నీతిగా నడచినవారిని మాత్రమే "యావె" వారు 4234 బి.సి ముందు ఎన్నుకొన్నారు, నీతిమంతుల పేర్లు మాత్రమే జీవగ్రంధంలో వ్రాయబడినవి (అపో.కా. 10:33-36; ని.కా. 32:32; యిర్మీయా 1:4-5; లూకా 10:20). దేవుని ప్రణాళిక ఏమిటో అర్ధమైనదా (ప్రకటన 5:9-10; 1 కొరింథీ. 5:20; 2 పేతురు 2:1; ఎఫెసీ. 1:3-14)? లేఖనాల ప్రకారం సి.ఇ 2129 నుండి సి.ఇ 2132 వరకు మోషే వారికిచ్చిన ఆత్మతో మరియు ఏలీయా వారికిచ్చిన ఆత్మతో ప్రపంచమంతా అనేక అద్భుతములతో చివరిసారిగా సువార్త ప్రకటిస్తారు. వారికి హాని చేయాలని ప్రయత్నం చేసేవారు ఘోరంగా శిక్షింపబడతారు (ప్రకటన 11:1-13 = జెకర్యా 4:1-14). తర్వాత సి.ఇ 2132 నుండి సి.ఇ 2136 వరకు రెండవసారి రోమాసామ్రాజ్యం "666 అనే ఎలెక్ట్రానిక్ ముద్రను" నుదుట మీద లేక కుడిచేతి మీద ముద్రించి ప్రపంచాన్ని పరిపాలిస్తుంది (ప్రకటన 11:7-19; 13:1-18; 12:1-17; 17:1-18; 18:1-24). హమాస్ యుద్ధం జరిగి నందున ప్రకటన 13:1-18 కూడా తప్పక నెరవేరుతుంది.

ఆ తర్వాత "మెస్సియా" వారు అనగా "యావె" వారు ఏర్పరచబడిన నీతిమంతులను నిత్యం భూమిమీద పరిపాలించుటకు వస్తారు (ప్రకటన 12:1-17; లూకా 1:26-33; యెహేజ్కెల్ 43:6-9). “మధ్యాకాశంలో విందు అనేదొక బూటకం” (హెబ్రీయులకు 12:14-16; 2 కొరింథీ. 4:1-4). “గోగుమాగోగు యుద్ధం” సి.ఇ 3136 లో జరుగుతుంది (ప్రకటన 20:7-12; యెహెజ్కేల్ 38:1-23; 39:1-22). మాది అది సంఘం, ప్రపంచమంతా ఉంది అంటూ మోసగించుకొనవద్దు (2 తిమోతి 2:15-26; అపో.కా. 13:45-52). వీరికొరకు గాఢాంధకారం "4234 బి.సి" కి ముందే సిద్ధపరచబడి ఉంది (2 పేతురు 2:1-22; యూదా 3-19). నీతిగా, పరిశుద్ధంగా జీవిస్తూ, సత్యం కోసం, సర్వసత్యం కోసం లేఖనాలను పరిశోధించేవారైతే (యోహాను 5:38; లూకా 23:50; 1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12; ప్రకటన 2:1-2) “కోతకాలవర్తమానం” తెలుసుకొండి, సంపూర్ణులగుటకు సిద్ధపడండి (అపో.కా. 13:15, 26; 40-52; యోహాను 4:35-38; 5:34-40; మత్తయి 17:9-13; 21:32; హెబ్రీయులకు 2:10; 6:1-3; 12:23; 13:20-21; 1 కొరింథీ. 2:6; 2 కొరింథీ. 7:1; 13:9-11; లూకా 8:14; రోమా 12:2; ఫిలిప్పీ. 3:12-16; ఎఫెసీ. 4:13; కొలొస్స. 1:25-29; 4:12; 1 థెస్సలో. 3:9-10; 4:9-18; 2 తిమోతి 3:13-17; యాకోబు 1:4; యాకోబు 1:4; 1:25; 1 పేతురు 5:10; లూకా 7:26-35).

నేటి క్రైస్తవులకు "ఆమోసు 9:11-12 = అపో.కా. 15:12-29" అని తెలియదు (2 కొరింథీ. 4:3; యూదా 3). అంటే "అపొస్తలుల బోధను - దావీదు గుడారం" గా పోల్చబడినదని తెలియదు. "దావీదు గుడారం" గురించి మా వెబ్ సైట్ లో చూడండి. యాకోబు లో వంకరతనము లేదని దేవుడు అంటుంటే (స.కా. 23:21-23) "అబ్రహాం వారికి ముసలితనంలో - భార్య కావాలా? అని కొందరంటున్నారు, ఇస్సాకు వారికి - మాంసాపేక్షని కొందరంటున్నారు, మరణ భయమని మరి కొందరంటున్నారు, యాకోబు వారు - మోసగాడని కొందరంటున్నారు". వీరంతా దొంగబోదకులే. ఈ దొంగ బోధకులు వైన్, కల్లు త్రాగరాదని బోధిస్తున్నారు (మత్తయి 11:19; 1 తిమోతి 5:23; లూకా యోహాను 2:1-11), ఈ దొంగ బోధకులు 10 ఆజ్ఞలను పాటించరాదని (అపో.కా. 26:23; మార్కు 2:27-28), అపవిత్రమైనవి తినవచ్చని (అపో.కా. 26:23; 2 కొరింథీ.

6:16-18), పండుగలను పాటించరాదని (1 కొరింథీ. 5:6-8; అపో.కా. 18:21) బోధిస్తున్నారు (అపో.కా. 17:10-12; 26:23; రోమా 3:31; 2:24-29; గలతీ. 2:14). మీరు యాకోబు ఇంటి వారైతేనే (అనగా "ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులకు అంటు కట్టబడినవారైతే" - రోమా 11:13-23) మీకు సత్యం తెలుస్తోంది, లేకుంటే తెలియదు (స.కా. 23:23; ప్రకటన 19:6-9). తప్పుడు బోధలను నమ్మేవారంతా సర్ప సంతానమని లేఖనములు ఋజువుచేయుచున్నవి (గలతీ. 1:11-12; మత్తయి 15:14; 23:1-23; 2 తిమోతి 3:13-17; 1 కొరింది. 2:7-14). మెస్సియా" వారు చెప్పినట్లు పూర్ణ హృదయంతో "యావె" వారిని ప్రేమిస్తే నిత్యజీవాన్ని పొందగలరు – లూకా 10:25-37; ద్వితీయోపదేశకాండం 6:4-25; యెహేజ్కేల్ 20:11; అపో.కా. 13:48. ఆజ్ఞలను గైకొనుట - దేవునిని ప్రేమించుట అని వ్రాయబడినది (1 యోహాను 2:3-6; 5:3). క్రొత్త నిబంధన ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులతో చేయబడినది - యిర్మియా 31:31-33. అందుకే అన్యులు యూదులవలే నడవాలని వ్రాయబడినది - గలతీయులకు 2:24; రోమా. 11:13-23. కనుక రూఢి అని తెల్సుకొని అపొస్తలుల బోధలో నడవండి - 2 తిమోతి 3:1-17; ఎఫెసీ. 2:20-22. లేకుంటే నిత్యజీవాన్ని పొందలేరు. మారుమనస్సు పొందని వారికి బాప్తిస్మము ఇచ్చే సంఘాలు, తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామంలో బాప్తీస్మం ఇచ్చే సంఘాలు, "యావె, యాషూవ మెస్సియా" అను రెండు నామములలో బాప్తీస్మం ఇచ్చే సంఘాలు, తాళి, చుట్లు, బొట్లు ధరించే సంఘాలు, ఆభరణాలు ధరించే సంఘాలు, అన్యుల ఆచారాలు పాటించే సంఘాలు, పస్కా మొదలగు పండుగలను తప్పుడు తారీఖులలో పాటించే సంఘాలు, దేవుడు, ప్రభువు, ఆమేన్ అనరాదని బోధించే సంఘాలు, వారానికి, నెలకు, మూడు నెలలకు ప్రభురాత్రి భోజనం తినే సంఘాలు, క్రిస్టియన్ సర్టిఫికెట్ లేని సంఘాలు, కుల, మతాల పేర్లను గెజెట్ లో మార్చుకొనని సంఘాలు, విశ్వాసులు ఎందరో ఉన్నారు. ఇవన్నీ ఏనాడో పులిచిపోయాయి (గలతీ. 5:8-9), దురాత్మలోనింపబడి (2 థెస్సలో. 2:9-12), శపించబడి (గలతీ. 1:6-10) ఆత్మీయంగా చనిపోయాయి (మత్తయి 8:18-22; ఎఫెసీ. 2:1; 15:1-9; 6:5-12; మార్కు 7:1-23; 1 కొరింథీ. 5:6-8; గలతీ. 5:8-9; హెబ్రీ. 12:14-17; 2 తిమోతి 3:13-17). ఇలాంటి వారిని "యావె" వారు ఎన్నుకున్నారని నమ్ముట మిమ్మును మీరు మోసగించుకొనుట కాదా? (ఎఫెసీ. 1:1-14;1 థెస్సలో. 3:8; 2 తిమోతి 3:13-17).

**తమ్మును తాము మోసగించుకొంటున్న సంఘాలు:** "దేవుని గ్రంధం" లో వ్రాయబడి ఉన్నను సృష్టి ప్రారంభం తో మొదలయ్యే ఇశ్రాయేల్ దేశంలో ఎండాకాలంలో వచ్చే "ఏతానీం 1" అనే క్రొత్త సంవత్సరం (ఆ.కా. 1:13-19; లే.కా. 23:23-25; ని.కా. 23:14-17; 34:22) ను తీసివేసి, మరియు చెట్లు చిగురించే సమయంలో (ని.కా. 9:31-32; మార్కు 11:12-14), శీతాకాలంలో (యోహాను 18:18) వచ్చే "ఆబీబు 1" అనే క్రొత్త సంవత్సరాన్ని తీసివేసి (ని.కా. 12:1-2; 13:1-4; ద్వి.కా. 11:11-12) "యెహోవా గ్రంధం" (యెషయా 34:16) లోలేని జనవరి 1 అనే రోమీయుల రెండు తలల దేవతకు గుర్తుగా ఉన్న "జనవరి 1 ని" క్రొత్త సంవత్సరంగా పాటించే సంఘాలు (గలతీ. 1:6-10; ప్రకటన 22:18-19). అలాగే అన్యుల అచారాలన్నీ పాటించే సంఘాలు. ఉదాహరణకు: బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, శ్రీమంతం, రజస్వల, పుట్టువెంట్రుకలు తీయుట, అన్నప్రాసన, నుదుట బొట్టు, దిష్టి బొట్టు, మొదలగున్నవి. ఈ ఆచారాలు పాటించేవారు సాతాను సంతానమని ఋజువైనది (మత్తయి 13:24-25, 39). మీరు మీ సంఘాలను వదలి, మీ కుల, మతాచారాలను వదలి, మీ వాళ్ళను వదలి ప్రత్యేకించబడిన వారై "షూషను కోటలో - సిద్ధపడు చున్న వధువు" లాంటి గుణాలేవి? హేగే యొక్క సలహా మేరకు అనగా పరిశుద్ధాత్మ ద్వారా సిద్ధపడే అనుభవం మీకుందా? మొర్దెకై యొక్క పోషణ అనగా ఏర్పరచబడిన దేవుని సేవకుల ద్వారా సిద్ధపడే అనుభవం మీకుందా? ఇలాంటి - దృష్టాంతాలు ఎన్నో ఉన్నాయి. మీరు నీతిమంతులైతే పడిపోయిన దావీదు గుడారాన్ని తిరిగి నిలబెట్టుదాం రండి. "పడిపోయిన దావీదు గుడారాన్ని తిరిగి కట్టుటను - అపొస్తలుల బోధగా" వ్రాయబడినది (అపో.కా. 15:12-35). మీరు అపొస్తలుల బోధలో నడిస్తే నిత్యజీవాన్ని పొందగలరు అలాకాకుండా అనుకూలమైన బోధలను పాటిస్తే నిత్యజీవాన్ని పొందలేరు, దురద - బోధల ప్రకారం జీవిస్తే నిత్యజీవాన్ని పొందలేరు (2 తిమోతి 3:1-7; 4:1-4; 1 తిమోతి 4:1-2; 6:3-11; 2 కొరింది. 2:11-17; 11:4, 13-15; గలతీ. 1:6-11). దావీదు గుడారం లోని (ప్రత్యక్ష గుడారం) లోని మర్మమేనగా (అపో.కా 15:12-29 = ఆమోసు 9:11-13; యాకోబు 4:17) (1). గేట్ = "యావె" వారు అనగా "యాషువ మెస్సియా" వారు నిత్యజీవానికి మార్గమై యున్నారు. గమనిక: పరలోకంలో "యావె" వారు ప్రస్తుతం (1). తన సింహాసనం మీద ఆశీనులైయున్నారు (ప్రకటన 1:10-20; 4:1-11), (2). అదే సమయంలో పరలోకంలో తన సింహాసనం కుడి ప్రక్కనున్న "ప్రత్యక్ష గుడారం" లో "నిత్య యాజకుని" గా విజ్ఞాపన

చేస్తున్నారు (రోమా 8:34; ఎఫెసీ. 1:18-23; కొలొస్స. 3:1; 1 పేతురు 3:22; హెబ్రీ. 7:1-28; 8:1-2; 15:5-8), (3). అదే సమయంలో పరలోకంలో తన సింహాసనం కుడి ప్రక్కనున్న "ప్రత్యక్ష గుడారం" లో గర్భాలయములోని "కరుణా పీఠం మీద - ఆశీనులైయున్నారు (ప్రకటన 16:17), (4). అదే సమయంలో పరిశుద్ధులందరిలోను ఉన్నారు (ఎఫెసీ. 4:6; పిలిప్పీ. 2:13). అంతేగాని "యావె" వారు ముగ్గురు నిత్యమైన ప్రత్యేకమైన వ్యక్తులు కారు, ఒక్కరే (ని.కా. 20:1-3; యెషయా 43:10; 44:8; 45:18). కావున "యావె" వారికి "యేసు క్రీస్తు" వారు నిత్యమైన కుమారుడు కాదు. "యావె వారే - యేసు క్రీస్తు వారు (1 తిమోతి 3:16)". (2). బలిపీఠం = మారుమనస్సు. (3). నీళ్లు నింపబడిన గంగాళం = "యాషువ మెస్సీయా" నామము లో బాప్తిస్మము. (4). డోర్ = "యావె" వారు ("యాషువ మెస్సీయా" వారు) సత్యమై యున్నారు అనగా సత్యములో నడవాలి. (5). సన్నిధి రొట్టెల బల్ల, దాని పైనున్న 12 రొట్టెలు = రెండు నిబంధనల లోని ఇశ్రాయేలు, యూదా అను రెండు కుటుంబాలకు కావాల్సిన 12 మంది అపొస్తలుల బోధ, సహవాసము. (6). దీప వృక్షం = ఆత్మను పొందిన 7 సంఘ కాలములలోని ప్రజలు (రోమా 8:9). (7). దూప వేదిక = పరిశుద్ధుల ప్రార్ధనలు (రోమా 8:9). (8). తెర = "యాషువ మెస్సీయా" వారి దేహం (హెబ్రీ. 10:19-20). (9). 10 ఆజ్ఞలు = పెండ్లి నిబంధన (ని.కా. 34:27-28; యెహేజ్కెల్ 20:5; హొషేయా 2:3; మత్తయి 19:16-30). (10). చిగురించిన అహరోను కర్ర = అభిషేకించబడిన సేవ, సేవలోని ప్రజలు. (11). మన్నా పాత్ర = మర్మాలు తెలియజేయుట. (12). 1వ కెరూబు = మోషే వారి బోధ. (13). 2వ కెరూబు = ఏలీయా వారి బోధ అనగా అపొస్తలుల బోధ (రెస్టోరేషన్ - 1 రాజులు 18:30) (అపో.కా. 15:17-29). (14). కరుణా పీఠం = "యావె" అనగా "యాషువ మెస్సీయా" వారి సింహాసనం. (15). "అక్కడ కలుసు కొనుట అంటే గేట్ నుండి ప్రవేచించినది మొదలుకొని కరుణా పీఠం వరకూ ఆత్మీయ జీవితం యొక్క అనుభవంలో నడచిన వారిని రెండవ రాకడలో కలుసు కొనుట అని అర్ధం". సత్యాన్వేషులైతే నేర్చుకొండి - అపో.కా. 15:12-29 = ఆమోసు 9:11-13; 1 కొరింథీ. 13:10; 1 థెస్సలొ.5:21; పిలిప్పీ. 4:8-9. "పడిపోయిన దావీదు గుడారాన్ని తిరిగి లేవనెత్తుట (ఆమోసు 9:11-13 = అపో.కా. 15:12-29)" అంటే ఏ మిటో www.yhwhcalendar49.com, www.apostolicfoundation.com లలో చూడండి (యోహాను 3:20-21; 8:47; 10:27-28; 18:37-38).

4234 బి.సి కి  ముందు మీపేరు జీవ గ్రంథం లో వ్రాయబడి ఉంటే సమస్తాన్ని పరిశీలించి - ఏది అపొస్తలుల బోధో, ఏది అనుకూలమైన బోధో నిర్ధారించండి ఏలయనగా "666 ముద్ర ఎంత ప్రమాదమో - తాళి, చుట్లు, బొట్లు, గెడ్డం, మీసం గొరిగించుట మొదలగు అన్యుల ఆచారాలు, అనుకూలమైన బోధలు అంతే ప్రమాదం" (హెబ్రీ. 12:1-17; 4:11-16; 1 కొరింథీ. 6:1-11; ఎఫెసీ. 1:3-14; 1 థెస్సలొ. 5:21; 2 తిమోతి 3:13-17; మత్తయి 6:30-34; అపో.కా. 17:10-12; ప్రకటన 2:1-3; ని.కా. 32:32; యిర్మియా 1:4-5, 11:1-5; గలతీ. 1:15; రోమా 9:14-33; 11:22; 2:1-16; లూకా 19:27; మార్కు 12:24; యోహాను 3:21; 7:49; స.కా. 23:9; లే.కా. 20:26. ద్విమనస్కులు పాడే పాటలే "యావె" వారు విననంటుంటే (ఆమోసు 5:23; 6:1-14; యెషయా 1:12; యాకోబు 4:1-16) "సినిమా పాటలు పాడే వారితో పాడించిన పాటలను"యావె"వారు వింటారా? ఆ పాటలను మనము దేవుని మందిరంలో వినవచ్చా? ఇది సాతాను ప్రేరేపణకాదా (2 కొరింథీ. 2:11)? ఆలోచించండి. దేవుని సేవకుల కున్న పేర్లు (1). అపొస్తలుడు. (2) ప్రవక్త. (3). సువార్తికుడు. (4). కాపరి. (5). ఉపదేశకుడు. చదవండి ఏపెసీయులకు 4:4-15. ఈనాడు డాక్టర్ అని, రెవరెండ్ అని, ఫాదర్ అని పేరుకు ముందు తగిలించుట అవివేకం కాదా? ఆలోచించండి! ఆలోచించండి (1). నీతిమంతుడు రక్షించబడుట దుర్లభమని వ్రాయబడిన సంగతి మర్చిపోయారా (1 పేతురు 4:18)? (2). ...... అనేకులు ప్రవేశింప జూతురు గాని వారి వలన కాదని మీతో చెప్పుచున్నాను (లూకా 13:23-24) అనే వాక్యం మీకు గుర్తుందా? (3). నేటివరకు దేవుడు వారికి (సొంత బోధల ప్రకారం నడచువారికి) నిద్రమత్తు గల మనస్సును, చూడలేని కన్నులను, వినలేని చెవులను ఇచ్చియున్నాడు (రోమా 11:1-12; 9:27-33; 10:1-3). (4). సత్యాన్ని నమ్మని అన్యులకు (రోమా 1:18-32; 2:1-16), బయలు పర్చబడిన వాటిని నమ్మని వారికి "యావె" వారు సాతాను ఆత్మను పంపు చున్నారు (2 థెస్సలొ. 2:9-12; 1 తిమోతి 4:1-2). మీలో ఉన్నది దేవుని ఆత్మో (రోమా 8:9) లేక సాతాను ఆత్మో తెల్సుకోండి (యూదా 19). "దావీదు గుడార క్రమంలో నడచి నిత్య జీవాన్ని పొందండి" (ఆమోసు 9:11-13 = అపో.కా. 10:34-36; 15:12-29; 1 పేతురు 4:17,18; మత్తయి 16:24-28; లూకా 7:30; 11:29-32).

వివరములు: వర్ధనపు P మనస్సే, E-Mail: perecesmanasseh@gmail.com; Cell: 9704424254, 9848477177.